## ఉన్నత పాఠశాలలు ఆకస్మిక తనిఖీ

**బిట్రగుంట, మార్చి 17 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేటలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను శుక్రవారం గుంటూరు పాఠశాలల విద్య రీజినల్ జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఆయా పాఠశాలలో 3,4,5 తరగతుల విద్యార్థుల వర్క్‌బుక్‌లు, 10వ తరగతి ప్రీపబ్లిక్ పరీక్షల నిర్వహణ, 8వ తరగతి విద్యార్థుల ట్యాబ్‌లు, ఉపాధ్యాయుల ట్యాబ్‌లు ఈ తనిఖీలలో పరిశీలించారు. ఉపాధ్యాయులు పనితీరులో మెరుగుపర్చుకోవాలని విద్యార్థిని, విద్యార్థుల అభ్యసనంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖాధికారిణి గంగాభవానీ, కావలి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి యం.హరిప్రసాద్, మండల విద్యాశాఖాధికారి జయంతిబాబులు పాల్గొన్నారు.





శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## కామాక్షితాయి నిత్యాన్నదానానికి విరాళం



**బుచ్చి మార్చి 17 ప్రభాతవార్త** జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి నిత్యాన్నదానానికి నెల్లూరు బాలాజి నగర్‌కి చెందిన శివకుమార్‌రెడ్డి, మేఘన కుమారుడు హేయాన్ ్ష, కుమార్తె శ్రీహిరానీక పేరున అమ్మవారిని నిత్యాన్నదాన పథకానికి 50,500 రూపాయాలు చైర్‌పర్సన్ పుట్టా లక్ష్మీసుబ్రమణ్యంనాయుడుకి అందజేశారు. ప్రధాన హుండి నందు లక్షరూపాయాలు సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ దాతలను సా ్వగతించి వారి గో త్రనామాలతో పూజలు నిర్వహించారు.

## చంద్రశేఖర్‌రెడ్డినే వరించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ



**నెల్లూరు, మార్చి17 ప్రభాతవార్త-విద్య** తూర్పురాయసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా పార్టీ బలపరిచిన అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విజయం సాదించి చరిత్రను తిరగరాశాడు. జిల్లా ఏర్పడిన నాడినుండి ఆనవాయితీగా వస్తున్న పిడిఎఫ్ అభ్యర్థుల విజయ పరంపరకు అడ్డుకుట్ట వేసి 1043 ఓట్ల ఆధిక్యంతో ఆయన విజయం సొంతం చేసుకున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం చిత్తూరులోని ఆర్‌విఎస్ లా కళాశాల ప్రాంగణంలో ఉదయం 8 గంటలకు ప్రారంభమైన కౌంటింగ్ ప్రక్రియ శుక్రవారం తెల్లవారుజామున 3 గంటలవరకు సాగింది. అనంతరం విజేతలను ఉన ్నతాధికారులు అధికారికంగా ప్రకటించి డిక్లరేషన్‌ను అందజేశారు. కాగా ఓట్ల లెక్కింపులో మొత్తం నాలుగు రౌండ్లు జరుగగా పిడిఎఫ్ అభ ్యర్థి బాబురెడ్డి అధికార వైకాపా అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి గట్టి పోటీని ఇచ్చారు. నాలుగురౌండ్లు పూర్తి అయ్యే సరికి 1726 ఓట్లను సాధించి తమ ప్రత్యర్థి బాబురెడ్డిపై 431ఓట్ల మెజారిటీని సాధించారు. ఏ అభ్యర్థికి 50శాతం కంటే ఎకు ్కవ ఓట్లు రాకపోవటంతో రెండ ప్రాధాన్యత ఓట్లను లెక్కించాల్సి న పరిస్థితి నెలకొంది. మొత్తం 24291 ఓట్లకుగాను చంద్రశేఖర్‌రెడ్డి 11714ఓట్లు సాధించగా బాబురెడ్డి 10671 ఓట్లు సాదించి గట్టి పోటీ ఇచ్చారు. కాగా 1043 ఓట్ల ఆదిక్యంతో వైకాపా అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విజయకేతనం ఎగురవేశారు. కాగా ఓ దశలో తూర్పురాయలసీక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిని కూడా నిలబెట్టలేని స్థితిలో ఉన్న వైకాపా కు చంద్రశేఖర్‌రెడ్డి ఎడారిలో వయాశీస్సు లా కనిపించారు. అప్పటి వరకు కృష్ణచైతన్య విద్యాసంస ్థల అధినేతగా అనేకమంది పేదలకు తక్కువ ఫీజులతో చదువు చెప్పిన ఆయన రెడ్‌క్రాస్ చైర్మన్‌గా ఎంపకైన నాటినుండి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి పేదలకు చేరువైయ్యారు. సొంత నిధులతో కరోనా సమయంలో ఆయన చేసిన సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారు. నూతన రాష్ట్రం ఏర్పడిన నాటినుండి తూర్పురాయలసీమలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లను గెలుకుని కంచుకోట కట్టుకున్న పిడిఎఫ్‌ను ఎన్నికల్లో విజయం సాధించటం ద్వారా చంద్రశేఖర్‌రెడ్డి బద్దలు కొట్టినట్లు అయింది. శుక్రవారం డిక్లకేషర్ అందుకునక్న అనంతరం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. తనపై నమ్మకంతో ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేసిన ముఖ ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడతామని స్పష్టంచేశారు. ప్రభుత్వానికి, ఉపాధ్యాయులకు మద్య వారదిగా ఉండి సమస్యలను సాధ్యమైనంత త్వరగా సాదించేందకు తన వంతు కృషిచేస్తామన్నారు. తన గెలుపుకు కృషిచేసిన అందరికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఆయన ఎమ్మెల్సీగా గెలపవటం పట్ల పలు విద్యార్ది సంఘ నాయకులు, ప్రయివేట్ కళాశాలల నిర్వాహకులు, వైకపాఆ నాయకులు, రాష్ట్రమంత్రులు హర్షం వ్యక్తంచేశారు.

## పట్టభద్రుల స్థానంలో శ్రీకాంత్ చౌదరి ముందంజ



**క ందుకూరు మార్చి17, ప్రభాతవార్త** శాసనమండలి ఎన్నికల్లో టిడిపి హవా కొనసాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎన్నికల ఓట్లు లెక్కింపు గత రెండురోజులుగా జరుగుతోంది. తూర్పు రాయలసీమ ఉపాధ్యాయస్థానం చంద్రశేఖర్‌రెడ్డి(వైసిపి) అనూన్యంగా దక్కించుకున్నారు. అధికారకంగా ఆయన ఎన్నికైనట్లు చిత్తూరు కలెక్టర్ శుక్రవారం మధ్యాహ్నం ప్రకటించారు. పట్టభద్రుల స్థానంలో టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ఆధిక్యంలో ఉన్నారు. 7రౌండుల్లోనూ ఆయన మెజారిటీ కొనసాగింది. ఆయనకు సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థిపై 27,262ఓట్లుపై మెజారిటీ లభించింది. శుక్రవారం సాయంత్రానికి ఆయన ఆ స్థానంలో టిడిపి అభ్యర్థి హవా కొనసాగింది. అయితే 50 శాతం మేర ఓట్లు రావాల్సి ఉండటంతో రెండో ప్రాధాన్యత ఓట్లును లెక్కింపు ప్రక్రియ శుక్రవారం సాయంత్రం 6గంటలకు మొదలు పెట్టారు. శ్రీకాంత్ విజయం సాధించాలంటే కేవలం 11,662 ఓట్లు మాత్రమే రావాల్సి ఉంది. ఇందులో మొదటి రౌండ్‌లో కూడా శ్రీకాంత్‌కు ఆధిక్యత కనపడింది. తెలుగుదేశం హవా కొనసాగుతోంది. విజయబాటలో టిడిపి ఉన్నా అధికారకంగా శనివారం ఎన్నికల అధికారులు గెలుపు ప్రకటన చేయాల్సి న తరువాయే. టిడిపి అభ్యర్థి శ్రీకాంత్ పూర్తిస్థాయిలో మెజారిటీ సాధించినట్లు టిడిపి వర్గాలు సంబరాలు చేసుకుంటున్నారు. ఒంగోలు, నెల్లూరు, చిత్తూరు జిల్లాలోని 36 అసెంబ్లీ, 6 పార్లమెంట్ స్థానాల్లో ఈ ఎన్నిక జరిగింది. తెలుగుదేశం, వైసిపి పట్టభద్రుల స్థానాల్లో పోటీ పడగా వైసిపి అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డిపై టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ చౌదరి 27,266ఓట్ల మెజారిటీతో విజయం వైపు పయనించారు. ఈ ఎన్నికల్లో విద్యావంతులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి విమర్శిస్తున్నట్లుగా ఆ వర్గాల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత కనపడినట్లుగా ఈ పోలింగ్ రిజల్ట్ స్పష్టంగా కనపడుతోంది.

## సార్వత్రిక ఎన్నికలకి తొలిమెట్టు ఈ విజయం

**నెల్లూరు మార్చి 17, ప్రభాతవార్త-వైద్యం** రానున్న సార్వత్రిక ఎన్నికల విజయానికి ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే విజయానికి తొలిమెట్టని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తరాంధ్ర, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ తిరుగులేని విజయాన్ని సాధించిందన్నారు. తూర్పు రాయలసీమలో కంచర్ల.శ్రీకాంత్ భారీ మెజార్టీతో గెలుపొందడం టీడీపీ ఎనలేని విజయాన్ని సాధించి పెట్టడమేనన్నారు.

ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పడిన కష్టానికి తగిన ఫలితం దక్కిందన్నారు. వైసీపీ నేతలు ఎన్ని నాటకాలు ఆడినా ఉత్తరాంధ్ర ప్రజలు కూడా అధికార పార్టీకి వాతలు పెట్టారన్నారు. చివరకు సీఎం జగన్ సొంత జిల్లా కడపలో ఉన్న పశ్చిమ రాయలసీమ నియోజకవర్గంలో పోటీ నువ్వానేనా అన్నట్లుగా ఉందన్నారు. అక్కడ కూడా టీడీపీయే గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయని వెల్లడించారు. రాష్ట్రంలోని 108 నియోజకవర్గాల ప్రజలు ఇచ్చిన తీర్పు ఇదని, ఈ ఫలితాలు వచ్చే ఎన్నికల్లో టీడీపీ ఘన విజయానికి సంకేతమన్నారు. వైసీపీ సాగిస్తున్న అరాచకాలకు చరమగీతం పాడేందుకు ఇది నాందన్నారు. టీడీపీ గెలుపు కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు ఆయన అభినందనలు తెలియచేశారు.

## కలిగిరిలో కుండపోత వాన

**కలిగిరి, మార్చి17, ప్రభాతవార్త;** కలిగిరిలో శుక్రవారం కుండపోత వాన పడింది. శుక్రవారం ఉదయంనుండి యిరు జల్లులు పడి సాయంత్రం ఉరుములు, మెరుపులతో పెద్దఎత్తున వాన పడింది. దీనితో ప్రజలు భయాందోళన చెందారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ముగుస్తున్న తరుణంలో అన్నిపంటలూ చేతికి వచ్చే దశలో ఉన్నాయి. వరి, శనగ, మిరప, పత్తి, పొగాకు పంటలుకోతదశలో ఉన్నాయి. ఈ క్రమంలో ఇంతపెద్దవానరావడం రైతులను ఇబ్బందులకు గురిచేసింది.

## టిడిపి నేతల హర్షం

**కందుకూరు, మార్చి17, ప్రభాతవార్త** తూర్పు రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపొండంతో స్థానిక కందుకూరు నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. స్థానికుడు కావడం, వివాదరహితుడిగా ముద్ర ఉండటం, అందరినీ కలుపుకునిపోయే మనస్థత్వం చిన్న వయస్సు లోనే శాసనమండలి అభ్యర్థిగా ఎన్నికవ్వడం పట్ల పలువురు శ్రీకాంత్‌కు అభినందనలు తెలిపారు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఆయన తండ్రి కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఆధ్వర్యంలోకుటుంబసభ్యులు, అధ్యాపకులు, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు కేక్ కట్‌చేసి సంబరాలు చేశారు. కందుకూరు పట్టణంలో టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు సారధ్యంలో మండల పార్టీ అధ్యక్షులు, స్థానిక నేతలు ఎన్‌టిఆర్ బొమ్మ వద్ద విజయోత్స వం జరిపారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన అబ్దుల ్ అజీజ్, బీదా రవిచంద్ర, కాకర్ల సురేష్, నూకసాని బాలాజీ, దామచర్ల సత్య, ఇంటూరి రాజేష్, ఎన్‌ఆర్‌ఐలు కంచర్ల సుధాకర్, సతీష్‌వేమన, దివి శివరాం, బొల్లినేని రామారావు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, దామచర్ల జనార్ధన్, ప్రకాశం జిల్లా టిడిపి శాసనసభ్యులు డోలా బాలంజనేయులు, గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు తదితరులు అభినందనలు తెలిపారు.

**గెలిపించిన వారందరికీ కృతజ్ఞతలు:** తన విజయానికి కృషి చేసిన తూర్పు రాయలసీమ జిల్లాలోని టిడిపి నేతలు, కార్యకర్తలు, చేసిన శ్రమ మూలంగా తనకు విజయం వరించిందని కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. తనకు టికెట్టు ఇచ్చి వెన్నుదన్నుగా ఉన్న జాతీయ పార్టీ టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు, నారా లోకేష్, రాష్ట్ర పార్టీ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఓటు వేసిన ప్రజలందరికీ ఆయన శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నట్లు ప్రకటించారు.

## మనసు పెట్టి ఆట ఆడితే దేశం గర్వించదగ్గ క్రీడాకారులవుతారు



**కావలి, మార్చి 17 ప్రభాతవార్త** మనసు పెట్టి ఆటలు ఆడితే దేశం గర్వించదగ్గ క్రీడాకారులవుతారని కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ 7వ జూనియర్ బాలుర, బాలికల బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్ని శుక్రవారం కావలి డిఎస్పీ వెంకట రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వాన్ని కల్గిస్తాయన్నారు. విద్యతో పాటు విద్యార్థులు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. క్రీడల్లో అద్బుత ప్రతిభను చాటిచెప్పాలని అది ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.
ఈ కార్యక్రమంలో బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.జయశంకర్ మాట్లాడుతూ ఈ నెల 17,18,19 తేదిలలో ఈ సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర స్థాయి జూనియర్ డిస్ట్రిక్ట్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్నామన్నారు.
విశాలమైన క్రీడా మైదానం కల్గిన ఈ కళాశాలలో అన్ని వసతి సౌకర్యాలు అందుబాటులో వున్నాయన్నారు. రాష్ట్రం నలమూలల నుండి బాలబాలికలు విచ్చేసి ఈ పోటీలలో పాల్గొంటున్నారన్నారు. పోటీల నిర్వహణకు సహకరించిన కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు, నేషనల్ క్రీడాకారుడు పి.మురళి, బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఆర్.వెంకట్రావు, కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, రూరల్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ యం.రాజేష్, ఎంపిపి ఎ.కొండమ్మ, వి.ఆదినారాయణ, వైసిపి నేత ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వందిటి కామరాజు, మురళీకృష్ణ, ప్రవీణ్‌కుమార్, కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ టి.వి.రావు, పరిపాలనాధికారి జి.రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డికి ఘనంగా స్వాగత సత్కారాలు



**నెల్లూరు, మార్చి17 ప్రభాతవార్త-విద్య** వైకాపా తూర్పురాలయసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జయకేతనం ఎగురవేసి చరిత్రను సృష్టించిన పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి చిత్తూరు నుండి నెల్లూరుకు బయలు దేరిన సందర్భంగా దారి పోడవునా ఆయన అభిమాలులు, విద్య, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘ నాయకులు, ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థల అసోసియేషన్ నాయకులు, వైకాపా నాయకులు ఘజమాలలతో శాలువాలు కప్పి అట్టహాసంగా స్వాగత సత్కారాలను గావించారు. చిత్తూరు, శ్రీకాళహస్తి, నాయుడుపేట, గూడూరు, వెంకటాచలం టోల్ ప్లాజా, నెల్లూరు అయ్యప్పగుడిసెంటర్, మద్రాసుబస్టాండ్ సెంటర్స్ లో అభిమనులు ఘజమాలలు వేసి బానాసంచా కాల్చి వారి అభిమానాన్ని చాటుకున్నారు. పలు విద్యాసంస్థల అధినేతలు ఆయనను కలిసి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు తనపై ప్రమధకంగా నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ద్వితీయంగా తనపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించిన వారికి రుణపడి ఉండామని, తన గెలుపుకోసం కృషిచేసిన అందరికి పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్‌లో ఉపాధ్యాయులకు ప్రభుత్వానికి వారధిగా ఉండి వారి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సత్వరం పరిష్కరించేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ గెలుపు తనపై మరింత బాధ్యతను పెంచిందిందని, రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి ప్రజలకు బాసటగా ఉంటామన్నారు. అనంతరం అభిమానులు భాణా సంచా కాల్చి సంభరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు, ఆదిత్యసాయి, శంకరయ్య, ఉపాద్యాయసంఘ నాయకులు, కృష్ణచైతన్య విద్యాసంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు ఆర్టీఓ కార్యాలయంలో నిరసన



**నెల్లూరు కార్పొరేషన్, మార్చి17, ప్రభాతవార్త** ప్రభుత్వం నిర్ధేశించిన విధులలో భాగంగా శుక్రవారం కాకినాడ సహాయ మోటార్ వాహనాల అధికారి చిన్నారావు చేస్తున్న తనిఖీలలో త్రైమాసిన పన్ను గురించి వాహన యజమానితో జరిగిన చర్చ సందర్భంలో ఒక వ్యక్తి ఆ అధికారిపై కొడవలితో విచక్షణారహితంగా చేసిన దాడిపై నిరసనగా శుక్రవారం నెల్లూరు ఆర్డిఓ కార్యాలయంలో ఉపరవాణా కమీషనర్ చంద్రన్, ఇంచార్జి ఆర్డిఓ మురళిమోహన్‌తో పాటు టెక్నికల్, కార్యాలయంలోని నాన్ టెక్నికల్ సిబ్బంది అందరే నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఉపరవాణా కమీషనర్ మాట్లాడుతూ మా శాఖ అధికారిపై ఇలాంటి దాడి జరగడం చాలా విచారకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విధినిర్వహణలో భాగంగా నిర్ధేశించిన లక్ష్యాలను, పన్ను కట్టని విహనాలపై చర్యలు తీసుకునే దిశలో వాహన తనిఖీ అధికారులు విధులు నిర్వహిస్తామేగానీ, వాహన యజమానులపై మాశాఖ అధికారులకు ఎటువంటి విభేదాలు ఉండవన్నారు. గాయపరిచిన అధికారి ప్రాణాపాయ స్థితిలో ఉన్నారిన బాధను వ్యక్తపరిచారు.

## ఏసీస్టేడియంలో వైద్యశిబిరం



**నెల్లూరు, మార్చి17 ప్రభాతవార్త-విద్య** అంతరార్జతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆయుష్ డిపార్డమెంట్ సహకారంతో శుక్రవారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో ఆయుర్వేదం, నేచురోపతి, హోమియోపతి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా క్రీడాప్రాదికారసంస్థ చీఫ్‌కోచ్ ఆర్‌కె.యతిరాజ్ మాట్లాడుతు మహిళా తినోత్స వ వేడుకల్లో భాగంగా ఈనెల 8నుండి మహిళలలకు క్రీడా, యోగా, పోటీలు నిర్వహించటం జరిగిందన్నారు. ఇందులో భాగంగా నేడు వైద్యశిబిరాన్ని నిర్వహించటం జరిగిందన్నారు. సుమారు 120మందికిపైగా మహిళలు, ఏసీస్టేడియం వాకర్స్ కు సుగర్, బిపీ, పరీక్షలుకు నిర్వహించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాప్రాదికార సంస్థ సిబ్బంది, వైద్యశాఖ సిబ్బంది తదిరతులు పాల్గొన్నారు.

## అస్థి పన్నుపై వడ్డీ మాఫీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి



**నెల్లూరు కార్పొరేషన్, మార్చి17, ప్రభాతవార్త** ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.ఎం.యస్ నెం 34ఎం.ఏ తేదీ 16.03.2023ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలో అన్ని నగరపాలక, పురపాలక సంఘాలలో ఆస్థి, ఖాళీ స్థలం పన్నులపై ఈ ఆర్థిక సంవత్స రం వరకు ఉన్న బకాయిలపై విధించిన వడ్డీని వన్‌టైమ్ మేజర్ మాఫీ చేయడం జరిగిందని కమీషనర్ హరిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పన్ను చెల్లించవలసిన చెల్లింపుదారులు బకాయి ఉన్న మొత్తాన్ని ఈ ఆర్థిక సంవత్స రంతో కలిపి ఒకేసారి 31.03.2023లోపు చెల్లించే సందర్భంలో ఈ వడ్డీ మినహాయింపు వస్తుందని వెల్లడించారు. నగరపాలక సంస్థ పరిధలోని ఆస్థిపన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, వడ్డీ మినహాయింపు లబ్ధిని పొందాలని, ఆస్తిపన్ను, ఖాళీస్థలం పన్ను(వీఎల్టీ)బకాయిలను వడ్డీ లేకుండా ఒకే విడతలో మార్చి 31లోపు చెల్లించాలని కమీషనర్ నగర ప్రజలను కోరారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కౌంటర్లలోగానీ, నగర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఆస్తి పన్ను వసూళ్ల ప్రత్యేక కౌంటర్లలో గానీ చెల్లించవచ్చునని తెలిపారు. అదేవిధంగా పన్నులను ఆన్‌లైన్ గానీ, మీ మీ సంబంధిత వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శి ద్వారా అయినా చెల్లించవచ్చునని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నగరాభివృద్ధికి తోడ్పడవలిసినది కోరారు.

## గృహ లబ్ధిదారులకు ప్రత్యామ్నాయ రుణసౌకర్యం కల్పించండి



**నెల్లూరు కార్పొరేషన్, మార్చి17, ప్రభాతవార్త** ఏపి టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిమిత్తం బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు కానీ లబ్ధిదారులకు ప్రత్యామ్నాయ రుణ సౌకర్యాలను కల్పించాలని హౌసింగ్ విభాగం అధికారులను నగరపాలక సంస్థ కమీషనర్ హరిత కోరారు. కార్పొరేషన్‌లోని కమీషనర్ కార్యాలయంలో హౌసింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ టిడ్కో గృహాల్లో ప్లాటు మంజూరైనప్పటికీ స్వాదీనం పొందని లబ్ధిదారులు కేటగిరిగా పరిగణించి వారందరికీ నోటీసులు జారీ చేయాలని కమీషనర్ ఆదేశించారు. రుణాల మంజూరు ప్రక్రియ పూర్తయిన గృహాలను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని కమీషనర్ అధికారులను ఆదేశిం చారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్ చెన్నుడు, టిపిఆర్ఓ ప్రసాద్, మెప్మా పిడి, టిడ్కో డిఈఈ, సీఎమ్ఎమ్, డిసిఓలు పాల్గొన్నారు.

### ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న వివిధ విభాగాల పోటీల్లో గెలుపొందిన మహిళల నుంచి ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత 2023 అవార్డులకై దరఖాస్తులను ఆహ్ వానిస్తున్నట్లు నెల్లూరు నగరపాలక సంస్థ కమీషనర్ హరిత గురువారం ఒక ప్రకటనలో కోరారు.
పారిశుద్యం, ఘన పదార్థాల నిర్వహణ విభాగంలో వ్యక్తిగత, స్వయం సహాయక, చిన్న తరహా, సామాజిక మరుగుదొడ్లు నిర్వహణ, సెప్టిక్ ట్యాంకుల శుభ్రత, వ్యర్థాల శుద్ధీకరణ, చెత్త సేకరణ, చెత్తతో కళాకృతుల తయారీ, తడిచెత్త వినియోగం వంటి అంశాలపై కృషి చేస్తున్న మహిళలు ఇందుక అర్హులని కమీషనర్ వెల్లడించారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 22వ తేదీ లోపు నగరపాలక సంస్థ కార్యాలయం 4వ అంతస్థులోని కాన్ఫరెన్స్ హాల్ లో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. అవార్డుకు ఎంపికైన మహిళలకు జూన్5 వ తేదీన జరుగనున్న ప్రపంచ పర్యావరణ దినోత్స వ వేడుకల్లో ప్రత్యేక పురస్కారాలను అందజేస్తారని పేర్కొన్నారు. ఇతర వివరాలకై 9676693707, 9542799072 అనే నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## రైతులకు పంటనష్టం వెంటనే చెల్లించాలి

– చంద్రబాబు కార్యదర్శి మనోహర్

కుప్పంరూరల్, మార్చి 17 ప్రభాతవార్త



అకాల వర్షంతో పంటలు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పంటనష్ట పరిహారం చెల్లించాలని చంద్రబాబు కార్యదర్శి మనోహర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని నడిమూరు ప్రాంతంలో పంటలు కోల్పోయిన రైతులను పరామర్శించి ధైర్యం చెప్పారు. టమోటా, బంగాళాదుంప, అరటి, క్యాప్సికం తదితర పంటలు కోల్పోయినట్లు రైతులు వాపోయారు. కార్యక్రమంలో రా ష్ట్ర నేత శాంతారాం, సర్పంచ్ జెకె సంతోష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిపురంలో దేశం నేతల సంబరాలు

శాంతిపురం, మార్చి 17 ప్రభాతవార్త



తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపు సాధించడంతో శాంతిపురంలో తెదేపా నేతలు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథనాయుడు, నేతలు జనార్ధనరెడ్డి, ఉదయ్‌కుమార్, రాజు, మణి, ఉయ్యాల జయరాంరెడ్డి, ఎల్.జయరాంరెడ్డి, చంద్ర, పెద్దన్న, బసవరాజు, గణేష్, గోవిందరాజులు, చలపతి పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో అప్రెంటిషిప్ మేళా

శాంతిపురం, మార్చి 17 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఈనెల 20న ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా నిర వ్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నగేష్ తెలిపారు. ఐటిఐ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులు ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు 8074564049,9704624408నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## శ్రీతిరుపతి గంగమ్మకు 1.23లక్షల ఆదాయం

కుప్పం, మార్చి 17 ప్రభాతవార్త

జిల్లాలో ప్రసిద్ధి చెందిన కుప్పం శ్రీ తిరుపతి గంగమ్మ అమ్మవారికి 1,23574రూ.ల ఆదాయం లభించింది. ఏటా జాతరకు ముందు హుండీలను లెక్కించడం ఆనవాయితీ. శుక్రవారం ఆలయ ఛైర్మన్ కెవి మంజునాథ్‌కుమార్, సభ్యులు, దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో హుండీలను లెక్కించారు. అమ్మవారికి 7గ్రాముల బంగారం, 51గ్రాముల వెండి ఆభరణాలను భక్తులు కానుకలుగా వేశారు.

## ప్రభుత్వ హైస్కూల్‌కు కంప్యూటర్ వితరణ

పెద్ద పంజాణి, మార్చి 17 ప్రభాతవార్త



మండలంలోని రాజుపల్లి జడ్పీ హైస్కూల్‌కు హెచ్‌పిసిఎల్ సంస్థ వారు ఉచితంగా కంప్యూటర్‌ను అందజేశారు. హెచ్‌పిసిఎల్ సంస్థ ప్రతినిధి అమర్‌నాథ్, ప్రేమ్‌కుమార్‌లు కంప్యూటర్‌ను హెచ్‌ఎం గౌరీశంకర్‌కు అప్పగించారు. కార్యక్రమంలో ఎంపిటిసి కృష్ణప్ప, వైకాపా నేత తమ్మిరెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేయండి మేయర్ డా. శిరీష



తిరుపతి కార్పొరేషన్, మార్చి 17, ప్రభాతవార్త

నగర పాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పూర్తి చేయాలని మేయర్ డాక్టర్ శిరీష ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి పై నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం మేయర్ శిరీష ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో స్మార్ట్ సిటీ ప్రాజెక్టులోను, నగరపాలక సంస్థ నిధులతో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనుల వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా వినాయక సాగర్, శ్రీనివాస సేతు వంటి అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసేలా చూడాలన్నారు. నగరంలో ప్రజలకి అవసరమైన సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం వంటి పనులు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలన్నారు. తద్వారా ప్రజలను అన్ని సౌకర్యాలు కల్పించిన వారవుతామన్నారు. అధికారులు కూడా ప్రజల్లో మమేకమై వారి ఇబ్బందులు తెలుసుకుంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్‌ఈ మోహన్, ఎంఈ చంద్రశేఖర్, స్మార్ట్ సిటీ డిఈ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మరింత ఉత్సాహంగా పనిచేస్తాం – వేనాటి సతీష్‌రెడ్డి

సూళ్లూరుపేట, మార్చి 17 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఎంఎల్సీ అభ్యర్థులను గెలిపించి ఆదరణ చూపిన ప్రజలకు సేవచేసేందుకు మరింత ఉత్సాహంగా పనిచేస్తామని తిరుపతి పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ మద్దతుతో ఎంఎల్‌సిగా బరిలోకి దిగిన కంచర్ల శ్రీకాంత్ విజయపథంలో ముందుకు దూసుకుపోతున్న సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడారు. ప్రస్తుతం ప్రజలు ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ఈ ఎన్నికల్లో వ్యక్తంపరిచారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని టీడీపీపై ప్రజల్లో ఉన్న ఆదరాభిమానాలు బహిర్గతం అయ్యాయని చెప్పారు. చంద్రబాబు నేతృత్వంలో లోకేష్‌బాబు ఇచ్చిన స్ఫూర్తితో పార్టీని సూళ్లూరుపేట నియోజకవర్గంలో బలోపేతం చేసి రాబోయే సార్వత్రిక ఎన్నికలకు పార్టీ అభ్యర్థిని గెలుపుబాట పట్టించేందుకు కృషి చేస్తామన్నారు. పార్టీ విజయానికి కృషి చేసిన టీడీపీ నేతలకు, కార్యకర్తలకు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలకు, ఏజెంట్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే తమ పార్టీ మద్దతు పలికిన అభ్యర్థిని ఆదరించిన పట్టభద్రులకు వేనాటి సతీష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## సూళ్లూరుపేటలో టిడిపి విజయోత్సవాలు

సూళ్లూరుపేట, మార్చి 17 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థులు విజయపథంలో ఉండటంతో సూళ్లూరుపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు. తమ ప్రియతమ నేత చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నియోజకవర్గంలో పార్టీకి పునర్వైభవం తెచ్చేందుకు అందరం ఐక్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. అనంతరం స్థానిక బస్టాండు వద్ద ప్రదర్శనగా వెళ్లి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనేతలు ఆకుతోట రమేష్, ఎజి కిషోర్, పెంచలయ్య, రమేష్‌రెడ్డి, నలజాం రాము, బండారు ఆంజనేయులు, దంతాల రవి, సుబ్బయ్య, మాబాషా, పోలూరు సుధాకర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌ఫ్రారమ్ 2కె23 సాంకేతిక సదస్సు

కోట, మార్చి 17, ప్రభాతవార్త



కోట మండలం విద్యా నగర్‌లోని ఎన్‌బికెఆర్‌ఐ ఎస్‌టి లో శుక్రవారం ఇన్‌ఫ్రారమ్ 2కె23 సాంకేతిక సదస్సు వైభవంగా జరిగింది. ఈ సదస్సులో డైరెక్టర్ డా. విజయ కుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థుల భవిష్యత్తు పెంపొందించుకోవడానికి ఎంతగానోసహకరిస్తాయని వివరించారు. డా. నారాయణ రావు మాట్లాడుతూ ఉద్యోగ ఇంటర్వ్యూల్లో పాల్గొనేటప్పుడు ఇలాంటి సదస్సుకు ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. సదస్సు కోఆర్డినేటర్ ఎం. శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో వెబ్ డెవలప్మెంట్, స్పాట్ ఈవెంట్స్ వుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్‌ని కలిసిన ఓజిలి వైసిపి నాయకులు

ఓజిలి, మార్చి 17, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ్ నాథ్ రెడ్డిని ఓజిలి మండలం వైసిపి సీనియర్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసారు. ఓజిలి మండలానికి చెందిన నాయకులు తిరుపతి పార్లమెంటు పార్టీ జిల్లా కార్యదర్శి పాదర్తి హరినాథ్ రెడ్డి, వైసిపి కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు ఉచ్చూరు హరినాథ్ రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ షేక్ ఖాదర్ భాషా, కొండవల్లిపాడు సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు, కురుగొండ మాజీ సర్పంచ్ ఆరణి దిలీప్ కుమార్ రెడ్డి, ఐటీ వింగ్‌రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గెడి శ్రీనివాసులు రెడ్డి, శుక్రవారం మర్యాదపూర్వకంగా విజయవాడలో కలిసి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు.

## శశికళకు అరుదైన పురస్కారం

రేణిగుంట, మార్చి 17 ప్రభాతవార్త:



రేణిగుంటకు చెందిన శశికళ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రివర్స్ ఆఫ్ లైఫ్ చారిటీస్ ట్రస్టు నేషనల్ హ్యూమన్ రైట్ కౌన్సిల్ ద్వారా ఢిల్లీలో మహిళా విశిష్ట పురస్కారాన్ని బంగా సాంస్కృతిక భవనం ముక్తి దారాలో అందుకున్నారు. ఇంత విశిష్ట పురస్కారం లభించడం ఎంతో సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. అది కూడా తన తండ్రి చేతుల మీదుగా అందుకోవడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. ప్రజాసేవ చేయడం కోసం ఎట్టి పరిస్థితుల్లో వెనుకంజ వేయనన్నారు. ఆమెకు అవార్డు రావడం పట్ల రేణిగుంటకు చెందిన పలువురు అభినందించారు.

## ఎమ్మెల్సీ గెలుపుపై టీడీపీ నాయకుల సంబరాలు

వెదురుకుప్పం, మార్చి 17 ప్రభాతవార్త :



తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపు పై తెలుగు దేశం పార్టీ నాయకులు శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో బాణాసంచ పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అలాగే దేవళంపేట కూడలిలో దప్పుల మోతలతో నాయకులు చిందులు వేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలలో టీడీపీకి మంచి ఆధారణ ఉందని రానున్న సాధారణ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ విజయం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న రాక్షస పాలనను ప్రజలు గుర్తించారని వైసీపీకి తగిన బుద్ధి చెపుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లోకనాథ రెడ్డి, నియోజకవర్గం మీడియా సమన్వకర్త గురసాల కిషన్ చంద్, మాజీ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు బట్టే చాణిక్య ప్రతాప్, నాయకులు, రాజా రెడ్డి, రమేష్ రెడ్డి, మునస్వామి, చిరంజీవి రెడ్డి, భాస్కర్ రెడ్డి. మెగిలయ్య, పన్నీరు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ ఫలితాల్లో స్టేట్ ఫస్ట్‌గా పిఇఎస్ విద్యార్థులు

కుప్పం, మార్చి 17 ప్రభాతవార్త



డా॥ వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ (విజయవాడ) విడుదల చేసిన ఫస్టియర్ ఎంబిబిఎస్ పరీక్షా ఫలితాల్లో కుప్పం పిఇఎస్ వైద్య కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగుర వేశారని వైద్య కళాశాల డీన్ మరియు ప్రిన్సిపాల్ డా॥ హెచ్ఆర్ కృష్ణారావు తెలిపారు. 9 డిస్టింక్షన్లు, 81 ఫస్ట్‌క్లాస్, 40 సెకండ్ క్లాస్‌లతో 87శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రస్థాయిలోని వైద్య కళాశాలల్లోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. సాయి జాహ్నవి 81శాతం, పవిత్ర 79శాతం, రమేష్ తరుణ్ 78, మహేంద్రరెడ్డి 78, కౌశిక్ 77, సుదేష్ణ 76, స్వర్ణ సుమన 76, వకుళదేవి 76, హర్షిణి 76శాతం మార్కులతో టాపర్లుగా నిలిచారన్నారు. ఇంతటి ఘన విజయానికి కృషి చేసిన అధ్యాపకులు, విద్యార్థులను పిఇఎస్ వర్సిటీ ఛాన్సలర్ డా॥ ఎంఆర్ దొరస్వామి నాయుడు అభినందించారు.

## కుప్పంలో స్వల్ప ఉద్రిక్తత

– ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపు సంబరాలకై భారీగా వచ్చిన నేతలు
– ర్యాలీలకు అనుమతి లేదు.. కేసు నమోదు చేస్తామన్న ఎస్పి!!

కుప్పంరూరల్, మార్చి 17 ప్రభాతవార్త



కుప్పం పట్టణంలో శుక్రవారం సాయంత్రం కొంత ఉద్రిక్తత నెలకొంది. తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుంచి తెదేపా అభ్యర్థి డా॥ కంచర్ల శ్రీకాంత్ గెలుపు సాధించిన నేపథ్యంలో కుప్పంలో తెలుగుదేశం పార్టీ నేతలు సంబరాలు జరుపుకునేందుకు అధిక సంఖ్యలో వచ్చారు. స్థానిక తెదేపా కార్యాలయం నుంచి పెద్ద ఎత్తు_న నేతలు, కార్యకర్తలు ప్రధాన రహదారిలో టపాకాయలు కాల్చుతూ రాగా ఎస్పి శివకుమార్ అక్కడకు చేరుకున్నారు. 144 సెక్షన్, ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో ఎలాంటి ర్యాలీలకు అనుమతులు లేవని చంద్రబాబు కార్యదర్శి మనోహర్‌కు సూచించారు. కాగా తాము ర్యాలీ చేపట్టడం లేదని కేవలం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసేందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. అంతకుముందు చంద్రబాబు నాయకత్వం వహించాలి అంటూ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంతకుముందు చంద్రబాబు కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపు ప్రజల్లో వచ్చిన మార్పుకు నిదర్శనమన్నారు. పట్టభద్రులు స్వచ్ఛందంగా చంద్రబాబుపై నమ్మకంతో వచ్చి ఓట్లు వేశారన్నారు. 2024 ఎన్నికల్లో మరలా చంద్రబాబునాయుడు సిఎం కావడం తథ్యమన్నారు. కార్యక్రమంలో నేతలు సత్యేంద్రశేఖర్, శాంతారాం, త్రిలోక్, కౌన్సిలర్లు సోమశేఖర్, వేలు, మణి, డికెపల్లి మణి, వసంతమ్మ, లోకేష్, సుబ్బు, నరేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## గణనాధునికి వెండి పూజా సామాగ్రి వితరణ

కాణిపాకం, మార్చి 17 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి ఆలయానికి ఓ భక్తుడు శుక్రవారం వెండి పూజా సామాగ్రిని విరాళంగా అందజేశారు. జిల్లాలోని పలమనేరుకు చెందిన ఆర్‌వి.బాలాజీ అనే దాత సుమారు లక్ష రూపాయల వ్యయంతో 1 కిలో 200 గ్రాముల వెండితో ప్రత్యేకంగా తయారు చేయించిన వెండి తీర్థం పాత్ర, ఉద్ధరిణెలను విరాళంగా అందజేశారు. వీటిని దాత కుటుంబసభ్యులతో కలిసి ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డికి అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్ పెక్టర్ బాలాజినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నివీర్-వాయు ఉద్యోగాలకు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు

చిత్తూరురూరల్, మార్చి 17 ప్రభాతవార్త:

భారత వాయుసేనలో అగ్నివీర్–వాయు ఉద్యోగాలకు ఈనెల 17నుంచి 31వ తేది వరకు ఇంటర్మీడియట్/ డిప్లమో పూర్తి చేసుకున్న పురుష, మహిళా అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు సెట్విన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. సైన్స్ విభాగాల ఉద్యోగాలకు ఇంటర్మీడియట్ ఎంపిసి 50శాతం మార్కులతో లేదా మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, కంప్యూటర్‌సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్పెసిలిజషతో 50శాతం మార్కులతో 3 సంవత్సరాల డిప్లమో లేదా 2 సంవత్సరాల ఒకేషనల్ కోర్సు పూర్తి చేసుకొని 21 సంవత్సరాల లోపు వయస్సు కలిగి వుండాలన్నారు. ధరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులకు మే 20 తర్వాత ఆన్‌లైన్‌లో అర్హత పరీక్ష వుంటుందన్నారు. పూర్తి వివరాలకు, నోటిఫికేషన్ కొరకుhttps://agnipathvayu.cdac.in సందర్శించాలని కోరారు.

## ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ మాఫీ

చిత్తూరు, మార్చి 17 ప్రభాతవార్త:

చిత్తూరు నగర పాలకసంస్థ పరిధిలో ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులకు సంబంధించి పాత బకాయిలపై వడ్డీని వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌గా మాఫీ చేయడం జరుగుతుందని, ఈమేరకు ప్రభుత్వం జిఓనెం.34 జారీ చేసిందనిమున్సిపల్‌కమీషనర్‌డాక్టర్‌జె.అరుణఒప్రకటనలోతెలిపారు.పన్నుచెల్లింపుదారులు చెల్లించాల్సినపన్నుబకాయిలను వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌గా ఈ ఆర్థిక సంవత్సరంతో పాటు ఒకేసారి చెల్లించాలన్నారు .అలాగేపాతబకాయిలనుమార్చి 31, 2022లోపు చెల్లించి వడ్డీ మాఫీని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## భక్తుల సమక్షంలో వరదరాజస్వామి విగ్రహం తొలగింపు

శ్రీకాళహస్తి, మార్చి 17 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయం పునర్నిర్మాణం పూర్తి చేసి వచ్చే వైకుంఠ ఏకాదశికి కొత్త ఆలయంలో పూజలు నిర్వహిస్తామని ధర్మకర్తల మండలి ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. అతి పురాతనమైన ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలోని మూలవిరాట్టు ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలోని మూలవిరాట్టును శుక్రవారం భక్తులు, రెవెన్యూ,పోలీసుల సమక్షంలో తొలగించారు. సుమారు పది అడుగుల లోతు వరకు తవ్వి గుప్తనిధులేమైనా ఉన్నాయా? అని పరిశీలించారు. ఈ నేపథ్యంలో ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముందు జాగ్రత్త గా పట్టణ ప్రముఖులను ఆహ్వానించారు. విగ్రహాన్ని తొలగించి పూజలు నిర్వహించారు. ధాన్యాగార వాసంలో ఉంచారు. కొత్త రాతి కట్టడంతో ఆలయాన్ని ఆధ్యాత్మిక శోభ పరిడిల్లేలా రూపొందించుటకు దేవాదాయశాఖ చర్యలు తీసుకుందని ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఆర్చకులుశ్రీనివాస శర్మ, పట్టణానికి చెందిన ధార్మిక వాది సింగరాజు ప్రకాశం శాస్త్రి, మణికంఠ శర్మ, దేవస్థానం పాలకమండలి సభ్యులు కొండూరు సునీత, పసల సుమతి, రమాప్రభ,లక్ష్మీ, ప్రత్యేకాహ్వానితులు శ్రీదేవి, చింతామణి పాండు, దేవస్థానం ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులు రెడ్డి, ఎఇఇ కిషోర్, ఎఇఓలు సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, నాగభూషణం, ఎఇఇ సూర్యప్రసాద్, స్థపతి కుమార్, అర్చకులు శ్రీనివాస శర్మ, విరోఓ బాలమురళీకృష్ణ, మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు పిజె చంద్రయ్యశెట్టి, భాస్కర్ గుప్తా, ఆనందరాజ్ గుప్తా, భాస్కర్‌రెడ్డి, జూలుగంటి మురళీ, లక్ష్మీపతి భక్తులు పాల్గొన్నారు.

## గడప గడపకు వైయస్ఆర్ ఆసరా

శ్రీకాళహస్తి రూరల్, మార్చి 17 ప్రభాతవార్త శ్రీకాళహస్తి మండలం కమ్మకొత్తూరు గ్రామంలో శుక్రవారం



ఏరియా కో ఆర్డినేటర్ డాక్టర్ పి.డాంగే యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్ ఆసరా మూడవ విడత పంపిణిపై అన్ని గ్రామాలలో విఓఏలు, సిసిలు, ఎపియంలు ప్రతి గడపకు వెళ్ళి అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ నెల 18 నుంచి 21 వరకు సంఘం వారిగా 22 నుంచి 24 వరకు గ్రామ సంఘం వారిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం జరుగుందన్నారు. 25వ తేది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైయస్ఆర్ పంపిణి కార్యక్రమాలు ప్రారంభిస్తారన్నారు. అనంతరం ఈ నెల 26 నుంచి ఏప్రిల్ 5లోపల శాసనసభ్యులు ఇచ్చే తేదీల ప్రకారం ఆయా మండలాల్లో పంపిణి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం ఎపియం మునెయ్య, మాట్లాడుతూ ఈ కార్యక్రమాల్లో సభ్యుల వారిగా వారికి వైయస్ఆర్ ఆసరా మొదటి ంరెండవ విడత ఎంత వస్తుంది వివరించటంతో పాటు లబ్దిదారులు ఈ మొత్తాన్ని జీవనోపాధి పెంపుదలకు ఎలా ఉపయోగిస్తారో అనేది కూడా తెలుసుకోవటం జరుగుతుందన్నారు. సిసిలు,విఓఏలు పాల్గొన్నారు.

ఫోటో –ఎస్‌కెహెచ్‌టి–3

## ఎన్‌బికెఆర్‌లో పరిగ్రాహ్ - 2023 సదస్సు




కోట, మార్చి 17, ప్రభాతవార్త

కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం పరిగ్రాహ్ - 2023 జాతీయ శస్త్ర సాంకేతిక సదస్సు హట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా డైరెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి వున్న సృజనాత్మకత నైపుణ్యాన్ని పెంపొందించుటకు పరిగ్రాహ్ - 2023 సరైన వేదికగా పేర్కొన్నారు. ఈ సదస్సులోభాగంగానిర్వహించినపేపర్‌ప్రజెంటేషన్ పోటీల్లో పాల్గొన దానికి దేశ నలుమూలల నుంచి వివిధ కళాశాలల సివిల్ ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులు పరిశోధన పత్రాలు పంపగా వాటిలో అత్యున్నతమైన పది పత్రాలను ఎంపిక చేసి వారికి పోటీ నిర్వహించారు. ఈ సదస్సులో భాగంగా పేపర్ ప్రజెంటేషన్‌లో పాటు పోస్టర్ ప్రజెంటేషన్, మోడల్ మేకింగ్ టెక్నికల్ క్విజ్, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. పోస్టర్ ప్రజెంటేషన్‌లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ కొండ ప్రాంతాల్లో బ్రిడ్జిలు నిర్వహించేటప్పుడు ఎదురైయ్యే సవాళ్లు మురికి నీటిని శుద్ధి చేయుటలో అవలంబిస్తున్న అధునాతన పద్ధతులు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రకృతిలో విరివిగా లభ్యమయ్యే ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగించి రోడ్డు నిర్మాణం చేయుట అన్న విషయం పై వర్క్‌షాప్ నిర్వహించారు. పాలిటెక్నిక్ చివర సంవత్సరం చదువు తున్న విద్యార్థులు నిర్మాణ రంగంలో కీలక పాత్ర పోషించే అడ్వాన్స్ సర్వేయింగ్ టెక్నిక్ అను అంశం పై వర్క్ షాప్ నిర్వహించారు. ఇందులో భాగంగా టోటల్ స్టేషన్ డిజిపిఎస్‌లను నిర్మాణ రంగంలో ఎలా వాడుతున్నారో అన్న విషయం పై శిక్షణ ఇచ్చారు. ఈ సదస్సు పాల్గొన్న విద్యార్థులకు డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. డి. శ్రీనివాస్, కన్వీనర్ తేజా రెడ్డి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకేతరసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్నివీర్ - వాయు ఉద్యోగాలకు ఆన్‌లైన్ ద్వారా అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ

తిరుపతి (క్రీడ), మార్చి 17, ప్రభాతవార్త

భారత వాయుసేనలో అగ్నివీర్ – వాయు ఉద్యోగాలకు ఇంటర్మీడియట్, డిప్లమా పూర్తి చేసుకున్న అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ శుక్రవారం నుంచి ఈ నెల 31వ తేది వరకు వెబ్ సైట్ నందు స్వీకరించడం జరుగుతుందన్నారు. విద్యార్హత సైన్స్ విభాగాల ఉద్యోగాలకు ఇంటర్మీడియట్ ఎంపిసి 50 శాతం మార్కులతో లేదా మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ కంప్యూటర్ సైన్స్, ఇన్స్ట్రుమెంటేషన్ టెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్పెసిలిజషన్‌తో 50 శాతం మార్కులతో మూడు సంవత్సరాల డిప్లొమా కోర్స్ చేసి వుండాలి. అలాగే సైన్స్ కాకుండా ఇతర విభాగాల ఉద్యోగాలకు 50 శాతం మార్కులతో ఇంటర్మీడియట్ సరాసరి 50 శాతం మాత్స్, ఫిజిక్స్ నందు ఇంగ్లీష్ నందు 50 శాతం మార్కులు పొంది వుండాలని, సిటిబిఎస్‌ఇ ద్వారా గుర్తింపు పొందిన శిక్షణా సంస్థలలో 50 శాతం మార్కులతో రెండు సంవత్సరాల ఒకేషనల్ కోర్స్ అయి ఉండాలన్నారు. వయసు 17 సంవత్సరాల ఆరు నెలల నుండి 21 సంవత్సరాల లోపు ఉండాలి. పూర్తి వివరాలకు నోటిఫికేషన్ కొరకు వెబ్ సైట్‌ను సందర్శించాలని కోరారు.

## ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన "కాయ కల్ప బృందం"

శానిటేషన్, హాస్పిటల్ హైజీన్ నిశిత పరిశీలన, సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్

చంద్రగిరి, మార్చి 17 ప్రభాతవార్త:

చంద్రగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శుక్రవారం కాయ కల్ప బృందం తనిఖీ చేసినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్ తెలిపారు. ఏరియా ఆసుపత్రిని ప్రతి ఏటా కాయ కల్ప బృందం తనిఖీ చేయడం జరుగుతున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ మేరకు ఆసుపత్రులను తనిఖీ చేయడం ద్వారా మెరుగైన నిర్వహణ కలిగిన ఆసుపత్రిని ఎంపిక చేసి ఆర్థికంగా తోడ్పాటును అందించడంతో పాటు సర్టిఫికెట్‌ను అందిస్తారన్నారు. శానిటేషన్, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, హాస్పిటల్ హైజీన్ వంటి అంశాలను సునిశిత పరిశీలన గావించారు. ఈ క్రమంలో కన్సల్టెంట్ ఎన్‌సిడి ఏపి శ్రీనివాసులు పలు అంశాలపై ఆరా తీయడంతో పాటు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎన్‌ఓ, ఆర్‌బిఎస్‌కె, జి.శ్రీనివాసులు, హెడ్‌నర్స్ కళావతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నమాచార్యలో ఏకో లొకేషన్ ప్రారంభం

రేణిగుంట, మార్చి 17 ప్రభాతవార్త:



రేణిగుంట మండలం కరకంబాడి అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎస్వీ యూనివర్సిటీ ద్వారా ఏకో లుషన్ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ ఎన్.మునిలక్ష్మి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ కాలుష్యం పర్యావరణపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వివరించారు. సివిల్ డిపార్ట్‌మెంట్ ఐక్యూ ఏసీ ద్వారా ఏకో క్లబ్‌ను ప్రారంభించడాన్ని ఆమె అభినందించారు. ప్రిన్సిపాల్ డా. సి.నాథమునిరెడ్డి ఎన్వీరాన్‌మెంట్ క్లబ్ లక్ష్యాలు గురించి ప్రసంగిస్తూ అధ్యాపకులు విద్యార్థుల్లో పర్యావరణ సమస్యలపై అవగాహన పెంచాలని సూచించారు. విద్యార్థులు పర్యావరణానికి మంచి స్టీవార్డ్‌లుగా మారేందుకు డాక్టర్ రమ్య, సుమవల్లి ఐక్యూ ఏసీ ఏకో లూషన్ క్లబ్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో ఏకో లూషన్ క్లబ్ ప్రెసిడెంట్, సివిల్ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ అనిల్, ప్రొఫెసర్ గురుజవహర్, స్టాఫ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నుపై వడ్డీ మినహాయింపు

కమిషనర్ అనుపమ అంజలి

తిరుపతి కార్పొరేషన్, మార్చి 17, ప్రభాతవార్త

ఇళ్ళు, ఖాళీ స్థలాల పన్నుపై వడ్డీ లేకుండా చెల్లించే సదవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి తెలిపారు. ప్రజలపై అధిక భార పడకుండా ప్రభుత్వం ఈ మార్చి నెల 31లోపు ఇంటి, ఖాళీ స్థలాల పన్నుకు సంబంధించిన అరియర్, డిమాండ్‌ను ఒకేసారి చెలిస్తే వడ్డీ మినహాయింపు ఉంటుందని ప్రభుత్వం ప్రకటించిందని కమిషనర్ అనుపమ అంజలి ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. తిరుపతి నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ అనుపమ కోరారు.

## వైసిపి పతనం మొదలైంది..

### తెలుగు దేశం యువ నాయకులు విజయ్ కుమార్ నాయుడు, కంకణాల వరప్రసాద్ నాయుడు

ఓజిలి, మార్చి 17, ప్రభాతవార్త





ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ విజయం సాధించడమే కాక పడమర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వైసిపి అభ్యర్థికి గట్టి పోటీగా నిలిచి విజయం సాధించడం సంతోషంగా ఉందని మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు, కంకణాల వరప్రసాద్ నాయుడు అన్నారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి గెలుపుతో వైసిపికి పతనం మొదలైందని అన్నారు. రాజధాని పేరుతో జగన్ విశాఖలో చేసిన విధ్వంసం, అలాగే గడచిన 4 ఏళ్ళ చీకటి పాలనను ప్రజలు గుర్తు చేసుకున్నారని, ఈ రాష్ట్రాన్ని చంద్రబాబు మాత్రమే కాపాడగలరని ప్రజలు గుర్తించారని ఆయన అన్నారు. వైసిపి అంతానికి ఆరంభం ఇదేనని ఆయన అన్నారు. రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన పతనం ప్రారంభమైందని నిదర్శన కారణం ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి గెలుపొందడమే నిదర్శనమని అన్నారు. దేశంలో మూడున్నర సంవత్సరాలుగా వైకాపా ప్రభుత్వంలో రాజధాని లేని రాష్ట్రంగా, రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలో ఉందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో లేక రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధరలు లేక, రాష్ట్రానికి పెట్టు బడులు లేక, కొత్త పరిశ్రమలు రాక, ఉన్న పరిశ్రమలు కూడా మూతపడే పరిస్థితికి దారితీస్తోందని ఆరోపించారు.

ఫలితంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక రాక ఇదేం ఖర్మ అంటున్నారని, మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి మరో పది రకాల నాసిరకం మద్యం పేర్లతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రోడ్ల దుస్థితి దురదృష్టకరంగా మారిందని, రోడ్లపై గోతుల్లో మరమ్మత్తులు చేసే పరిస్థితి కూడా లేదని, రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, రాష్ట్రానికి అందే నిధులను దుర్వినియోగం చేస్తూ, రాష్ట్ర ప్రయోజనాలను అభాసుపాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇక వైసిపి ప్రభుత్వానికి పతకం మొదలైందని బాగుపడే రోజులు దగ్గరలోను ఉన్నాయని అన్నారు.

ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించినందుకు పేరుపేరునా అందరికీ ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు.

## తెలుగుదేశం విజయోత్సవ సంబరాలు



సైదాపురం మార్చి 17 ప్రభాతవార్త తెలుగుదేశంపార్టీ తూర్పు రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో సైదాపురంలోని పార్టీ కార్యాలయంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు తిరుపతి పార్లమెంట్ రైతు ఉపాధ్యాక్షులు కొండూరు సుబ్రమణ్యంరాజు ఆధ్వర్యంలో పార్టీనాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించి కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యంరాజు మాట్లాడుతు రాష్ట్రంలో ప్రజలలో మార్పు మొదలైందని రానున్న ఎన్నికలలో వైసిపి కి గుణపాఠం చెప్పి టిడిపిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని అన్నారు. కంచర్ల శ్రీకాంత్‌కి ఓటు వేసిన ప్రతి పట్టభద్రుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లురెడ్డి, కెపి రాజు, కోటయ్య, సురేంద్ర, రమేష్‌బాబు, కిరణ్‌కుమార్, కోటయ్యనాయుడు, నవీన్‌కుమార్, పవన్, కూరాకు రాజశేఖర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కావలి రూరల్, మార్చి 17 ప్రభాతవార్త పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలనే సంకల్పంతో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నామని కావలి, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజావైద్యులు, కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు తెలిపారు. కావలి డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ ప్రభాకర్‌నాయుడు మాట్లాడారు. నెల్లూరు ఎనెల్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఈ నెల 19వ తేది డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ వైద్యశాలలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ వైద్యశిబిరంలో ఎనెల్ స్పెషాలిటీ వైద్యశాల గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ కె.నాగేంద్రప్రసాద్, గ్యాస్ట్రో ఎట్రాలజిస్ట్ డాక్టర్ పి.నితీష్, న్యూరాలజిస్ట్ డాక్టర్ పి.హరితకుమారి, జనరల్ మెడిసిన్ డాక్టర్ పి.హరికృష్ణ, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ డి.మహేంద్రరెడ్డిలు పాల్గొని ఉచితంగా వైద్య సేవలు అందించి సలహాలు, సూచనలు చేస్తారన్నారు. ఈ శిబిరంలో ఉచితంగా పరీక్షలు, మందులు అందజేయడం జరుగుతుందన్నారు. భోజన సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని తెలిపారు. కావలి, పరిసర ప్రాంత ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు కార్పొరేట్ వైద్యుల చేత ఇప్పటి వరకు 124 మెగా ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించామన్నారు. ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎస్ఎస్‌సి మెటీరియల్‌ను పంపిణీ చేసిన టివిఎస్ ఛారిటబుల్ ట్రస్ట్



కావలి రూరల్, మార్చి 17 ప్రభాతవార్త టివిఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కావలి పట్టణం జనతాపేట లోని బిసి బాలుర వసతి గృహంలో శుక్రవారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు యుటిఎఫ్ వారు తయారు చేసిన ఎస్ఎస్‌సి మెటీరియల్‌ని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టివిఎస్ ట్రస్ట్ చైర్మన్ తోట వెంకటేశ్వర్లు మాట్లాడారు. మా తండ్రి స్వర్గీయ తోట వెంకట శేషయ్య జ్ఞాపకార్థం ఈ ట్రస్ట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్థాపించిన నాటి నుంచి అనేక సేవా కార్యక్రమాలను నిర్విరామంగా నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నందున ఎస్ఎస్‌సి మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఒక్కో సబ్జెక్టుకు జవాబులతో కూడిన మూడు మోడల్ పేపర్లు వుంటాయని ఈ మూడు మోడల్ పేపర్లు క్షణ్ణంగా ప్రాక్టీస్ చేసినట్లయితే విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు అయ్యే అవకాశం వుంటుందన్నారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి మీరు చదువుకున్న పాఠశాలకు, ఉపాధ్యాయులకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలుర బిసి హాస్టల్ వెల్ఫేర్ అధికారి అడపాల సాల్మన్‌రాజు ప్రియ, బండికోటి చలపతిరావు, ట్రస్ట్ కోశాధికారి వేములపాటి మాధవ, హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, ట్రస్ట్ సభ్యులు పర్వతరెడ్డి వెంకట నాగసుధాకర్‌రావు, పరుసు ఏసుదాసు, సి.హెచ్.బ్రహ్మయ్య, అమిరిశెట్టి హజరత్తయ్య, శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవంలో మాలేపాటి



కావలి రూరల్, మార్చి 17 ప్రభాతవార్త కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ కొత్తసత్రం గ్రామంలో వేంచేసి వున్న శ్రీ వెంకటేశ్వరస్వామి 4వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం స్వామి వారికి కళ్యాణోత్సవం జరిగింది. ఈ కళ్యాణోత్సవంలో తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కావలి నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వుండాలని వేడుకున్నట్లు మాలేపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యల్లంగారి శ్రీనివాసులు, యల్లంగారి భాస్కర్, ప్రళయకావేరి ఏడుకొండలు, కాటంగారి చిట్టిబాబు, కాటంగారి లక్ష్మీనారాయణ, సుధాకర్, కాటంగారి ఏడుకొండలు, టిడిపి ముఖ్యనాయకులు వాయిల శీనుబాబు, వాయిల కనకయ్య, మోర్ల సురేష్‌గౌడ్, మస్తాన్, వాయిల యాకోబు, వనామి తిరుపతి, ఉప్పల నారాయణ, మంద చిన్నయ్య, ఉప్పాల దినేష్, గోపి, జడ్డ వెంకట రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అధ:పాతాళానికి ఫ్యాను



నెల్లూరు మార్చి 17, ప్రభాతవార్త-వైద్యం రాష్ట్రంలో జగన్ చేస్తున్న అరాచకాలకు నేడు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు, పట్టభద్రులు, మహిళలు వైసీపీ, ఆ పార్టీ ఫ్యాను గుర్తును అధ:పాతాళానికి తొక్కేశారని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మవరం.సుబ్బారావు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని ములుమూడి బస్టాండు, ఆజాద్ సెంటర్‌లో తూర్పు రాయలసీమ టీడీపీ పట్టభద్రుల అభ్యర్థి కంచర్ల.శ్రీకాంత్ గెలుపుతో నగరంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ డబ్బు, అధికార దాహంతో వైసీపీ నాయకుడు జగన్, ఆయన నాయకులు చేసిన దుర్మార్గాలకు ఇప్పుడు తగు మూల్యం చెల్లించారని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పూర్తిగా వైసీపీ పార్టీ అధ్యక్షుడుని, ఆపార్టీ నాయకులను ఇంటికి పంపేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రజల కసితో గంగలో కలవనుందన్నారు. ఈ సంబరాల్లో నాయకులు ఖాదీర్‌బాషా, డాక్టర్ గణేష్‌కుమార్, కేసీ.భాస్కర్, మౌలానాఅజీజ్, వి.చంద్ర, రమేష్, సిద్దకళ, కే.రాజ, చంద్రశేఖర్, ఎస్.వెంకటేశ్వర్లు, మునిశేఖర్, హఫీస్, కె.ప్రభు, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## 2024లో టిడిపి గెలుపుకు ఇది శ్రీకారం



ఉదయగిరి మార్చి 17 ప్రభాతవార్త తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపుపై హర్షం వ్యక్తం చేస్తునియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బాణాసంచిని కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు పట్టభద్రులు సరైన తీర్పు నిచ్చారని ప్రజాతీర్పు ఎవ్వరైనా గౌరవించాల్సిందేనని ఈ గెలుపు 2024 టిడిపి గెలుపు శ్రీకారం అని ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే సాధారణ ఎన్నికలలో సైతం రాష్ట్రంలోని ప్రజలు నిరుద్యోగులు, పట్టభద్రులు తెలుగుదేశంకి పట్టకడతారని విజయానికి ఇది ముందస్తు సూచనగా పట్టభద్రుల తీర్పు కనిపిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బయ్యన్న, వెంకట స్వామి, బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, గానుగుపెంటపల్లి ఓబుల్‌రెడ్డి, సైయ్యద్ సజిల్, అంబటి మస్తాన్ యాదవ్, జల్సా యాదవ్, మహబూభాషా, టిఎన్ఎస్ఎఫ్‌నాయకులు శివా, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం నేతల సంబరాలు



వరికుంటపాడు, మార్చి17, ప్రభాతవార్తః తెలుగుదేశంపార్టీ బలపరచిన ఎం.ఎల్.సి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ విజయంసాధించడంపట్ల వరికుంటపాడు మండల తెలుగుదేశంపార్టీ నాయకులు సంబరాలలో మునిగిపోయారు. శుక్రవారం మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో మండలకన్వీనర్ చంద్రా మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో స్వీట్లు పంచిపెట్టి టపాకాయలుపేల్చి రంగులు చల్లుకుంటు సంబరాలు జరుపుకున్నారు. కంచర్ల గెలుపుతో టి.డి.పిలో జోష్‌నింపింది. ఈసందర్భంగ చంద్ర మధుసూదన్‌మాట్లాడుతు తూర్పు రాయలసీమ ఎం.ఎల్.సి స్థానంలో తమపార్టీ బలపరచిన అభ్యర్థి అత్యదిక మెజారిటి సాధించడం ఉత్సాహాన్ని నింపిందని అలాగే రాష్ట్రంలో అదికారపార్టీ ఆగడాలకు పట్టభద్రులు అడ్డుకట్టవేసేల శ్రీకాంత్‌ను గెలిపించడం మార్పుకు శ్రీకారంచుట్టిందన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మండల ప్రధానకార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్‌యాదవ్, తెలుగుయువత అధ్యక్షుడు ముజ్జె లక్ష్మీనారాయణ, నేతలు పోకా మహేష్, రవీంద్ర బాబు, తెల్లగొర్ల వెంకటయ్య, ఆరోన్, వెంగయ్య, వెంగల్‌రావు, కామేపల్లి శ్రీను, గుర్రం గోపి, పొద మాదవ్, ఆరికొండ వెంకటరత్నం, మనోజ్, లాబాన్ నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కాకర్ల పెళ్ళికానుక పంపిణీ



వింజమూరు, మార్చి17ప్రభాతవార్త: ఉదయగిరి నియోజకవర్గంలో విద్య, వైద్య, ఆరోగ్యం, తాగునీరు, సాగునీరు అందించాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలతో ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకునేందుకు కృషి చేస్తుంది. అందులోభాగంగా శుక్రవారం మండలంలోని గుండెమడకల గ్రామంలో చేవూరి కుమారి, పాములూరి రవి వివాహానికి ముఖ్య అతిథిగా వెళ్ళి కాకర్ల పెళ్ళికానుక 10వేల రూపాయల నగదును అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ట్రస్ట్‌ద్వారా 25సంవత్సరాల ప్రణాళికతో సేవా కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నామన్నారు. గ్రామస్తులతో మమేకమై స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపి బలపరచిన అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం చారిత్రాత్మకమైనదన్నారు. ఈఎన్నికల్లో శ్రీకాంత్ గెలుపుకు కృషి చేసిన పట్టభద్రులందరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. మంచి మనసున్న కంచర్ల శ్రీకాంత్ నిరుద్యోగ యువత ఉజ్వల భవిష్యత్ లక్ష్యంగా, శాసనమండలి వేదికగా తన గళం వినిపించి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో రాజీలేని పోరాటం సాగించనున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాగిసుబ్బయ్య, చేవూరు పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు ఉద్యోగవకాశాలు కల్పించడం తమ లక్ష్యం



కావలి, మార్చి 17 ప్రభాతవార్త ఉన్నత విలువలతో కూడిన విద్యనందించడంతో పాటు ఉద్యోగవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకొని ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాల నడుస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ తలపనేని ఉమ తెలిపారు. కావలి ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో మూడు రోజులుగా విద్యార్థులకు నిర్వహిస్తున్న మైక్రో సాఫ్ట్ శిక్షణా తరగతులు శుక్రవారంతో ముగిశాయి. కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో తలపనేని ఉమ మాట్లాడారు. ఆల్‌స్టేమ్ మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో మూడు రోజుల పాటు సెకండీయర్ విద్యార్థులకు మైక్రోసాఫ్ట్‌వేర్స్‌లో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. 281 మంది విద్యార్థులు ఈ శిక్షణా తరగతులలో పాల్గొన్నారన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పరీక్ష నిర్వహించి సర్టిఫికేట్లు అందజేశామన్నారు. త్వరలో విద్యార్థులకు పర్సనాల్టీ డెవలప్‌మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్, గ్రూమింగ్ క్లాసెస్, టైమ్ మేనేజ్‌మెంట్‌లో కూడా శిక్షణ ఇప్పిస్తామన్నారు. కళాశాలకు వస్తున్న వివిధ కంపెనీల ప్లేస్‌మెంట్‌కు అవసరమైన పూర్తి శిక్షణ అందించి బహుళజాతి కంపెనీలలో విద్యార్థులకు ఉద్యోగవకాశాలు కల్పించేలా కృషి చేస్తున్నామన్నారు. ట్రైనర్ షేక్ షరీఫ్, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ గొట్టిపాటి కొండపనాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యలయంలో బోర్డుపై కానరాని యంపీపీ,యంపీడీఓల పేర్లు

రాపూరు, మార్చి17ప్రభాతవార్త రాపూరు మండల పరిషత్ కార్యలయంలోని బోర్డులో ఇప్పటి వరకు పనిచేసిన యంపీడీఓలు, మండల పరిషత్ ఆధ్యక్షులలో పలువు రిపేర్లుకానరావడం లేదు. కార్యల యం ఆవరణలో ఇప్పటి వరకు మండలంలో పనిచేసిన యంపీడీఓల పేర్లను వ్రాసి వుంచగాఅందులో 1991 నుండి 2019 వరకు యంపీడీఓలుగా పనిచేసిన వారి పేర్లు మాత్రమే వున్నాయి. అనంతరం ఇక్కడ యంపీడీఓ గా వున్న వారి పేర్లు ఇంత వరకు ఈ బోర్డులో పొందుపరచలేదు. అలాగే మండలాధ్యక్షుల పేరులు పొందు పరిచిన బోర్డులో1992 నుండి 2011 వరకు యంపీపీలుగా పనిచేసిన వారి వివరాలు మాత్రమే పొందు పరిచారు. అనంతరం మరో ఇద్దరుయంపీపీలుగా వుండగా వారి పేర్లు కూడా బోర్డులో కన పరచలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్యలయంలోనిబోర్డులో 2019 తరువాత పనిచేసిన యంపీడీఓల పేర్లు, 2011 తరువాత మండల పరిషత్ ఆధ్యక్షులుగా పనిచేసిన వారి పేర్లు వారు పనిచేసిన కాలం పొందుపరచాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## ఉపాధి కల్పించే దిశగా విద్యార్థులు ఎదగాలి



కోవూరు మార్చి 17 ప్రభాతవార్త కోవూరు మండలంలోని గంగవరం గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఎపిఎస్‌సిహెచ్ఇ వారి సౌజన్యంతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎపిస్టేట్ కౌన్సిల్ చైర్‌పర్సన్ డాక్టర్ గీతారెడ్డి మాట్లాడుతు విద్యార్థులు సాంకేతిక రంగంలో వస్తున్న అవకాశాలు అందిపుచ్చుకొని అనేక మందికి ఉపాధీ అవకాశం కల్పించేలా పరిశ్రమల ఏర్పాటుకు దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ కె సందీప్‌కుమార్ మాట్లాడుతు తమ కళాశాలలో విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీసేలా ఇటువంటి అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరక్టర్ డాక్టర్ జి సుబ్బారావు, సమన్వయకర్త డాక్టర్ బి బాబులు పలుసూచనలు చేశారు. ఈకార్యక్రమంలో విభాగాదిపతులు, విద్యార్థులున్నారు.

## బాధిత కుటుంబానికి వైఎస్ఆర్ భీమా పంపిణీ



వింజమూరు, మార్చి17 ప్రభాతవార్త: వింజమూరు పంచాయతీ పరిధిలోని బొమ్మరాజుచెరువు గ్రామానికి చెందిన చల్లా మోహన్ ఇటీవల మృతి చెందాడు. ఆయన కుటుంబ సభ్యులకు శుక్రవారం సర్పంచ్ నల్లగొండ్ల సృజన భీమా పరిహార నగదును అందజేశారు. సచివాలయం-5 పరిధిలోని వెల్ఫేర్ అసిస్టెంట్ ఓంకారం వెంకటనారాయణ మృతుని వివరాలు సేకరించి ఉన్నతాధికారులకు తెలిపి బాధిత కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన తక్షణ సాయం10వేల రూపాయలను సర్పంచ్ సృజనచే చల్లా మోహన్ కుమారుడు శశికుమార్‌కు అందజేశారు. భీమా పథకం ద్వారా లక్షరూపాయలు వస్తాయని వెల్ఫేర్ అసిస్టెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లా మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి విజయోత్సవ సంబరాలు



వింజమూరు, మార్చి17ప్రభాతవార్త: తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి బలపరచిన అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ పట్టభద్రుల ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయడం పట్ల వింజమూరు తెలుగుదేశం నాయకులు విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. శుక్రవారం వింజమూరులోని పాతబస్టాండ్ సెంటర్, బంగ్లాసెంటర్‌లో టిడిపి నేతలు బాణాసంచా పేల్చిస్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా 'దేశం'నేతలు దంతులూరి వెంకటేశ్వరరావ్, గణపం సుదర్శన్‌రెడ్డి, గూడా నరసారెడ్డి, కోదూరు నాగిరెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలోని పట్టభద్రులు తమ ఓటు హక్కుతో సరైన తీర్పును అందించారన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీ నాయకులు ఎన్నికయుక్తులు పన్నినా పట్టభద్రులు కర్రకాల్చి అధికారపార్టీకి వాతపెట్టారన్నారు. ఈ ఫలితాలు వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయానికి నాంది అన్నారు. రాష్ట్రంలో వైసిపి సాగిస్తున్న అరాచక పాలనకు చెంపపెట్టుగా 60శాతం పైగా నియోజకవర్గాల్లోని విద్యావంతులు తమ తీర్పును స్పష్టంగా చూపారన్నారు. అగమ్యగోచరంగామారిన రాష్ట్ర భవిష్యత్తును కాపాడడం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమన్నారు. ప్రత్యర్థి ప్రలోభాలను దాటుకొని అధికారపార్టీ కుట్రను అధిగమించి విద్యావంతులను చైతన్యపరచిన విద్యావంతుడు కంచర్ల శ్రీకాంత్ అన్నారు. కంచర్ల శ్రీకాంత్ అత్యధిక మెజార్టీతో గెలవడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గురజాల వాసునాయుడు, ఎంఎస్‌నాయుడు, పాములపాటి మాల్యాద్రి నాయుడు, తిరుపతాచారి, చెరుకూరి వెంకటేశ్వర్లు, మారెళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సంగంలో టిడిపి విజయోత్సవ సంబరాలు



సంగం మార్చి 17ప్రభాతవార్త మండలకేంద్రమైన సంగంలోని బస్టాండ్ సెంటర్‌లో టిడిపి నాయకులు విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి కంచెర్ల శ్రీకాంత్ విజయం సాధించడంతోకేకున్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. 2024 ఎన్నికలకు ఇది సంకేతం అని నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు గుండ్లపల్లి శ్రీనివాస్‌యాదవ్, బాణా శ్రీనివాసులురెడ్డి, శ్రీనివాస్ చౌదరి, నియోజకర్గం మహిళా నాయకురాలు కూరపాటి మంజుల, బిసి నాయకులు దువ్వూరు దయాకర్‌గౌడ్, దళితవిభాగం నాయకులు ఉక్కాల శ్రీనివాసులు, బాబు, మెట్టు విజయకృష్ణా, పెద్దఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి యంఎల్‌సి గెలుపుపై రాపూరులో నేతల సంబరాలు



రాపూరు, మార్చి17ప్రభాతవార్త తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల కౌంటింగ్‌లో విజయపథంలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ముందు వుండటంపై శుక్రవారం రాపూరులో తిరుపతి పార్లమెంటు మైనారిటీ ఉపాధ్యక్షుడు, పట్టణ పార్టీఆధ్యక్షుడు షేక్ ముక్తియార్ ఆధ్వర్యంలో నేతలు సంభరాలు నిర్వహించారు. ముక్తియార్ మాట్లాడుతూ టిడిపి జాతియ ఆధ్యక్షుడుమాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బలపరిచిన అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నసందర్భంగా వెంకటగిరి మాజీ ఏమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు రాపూరులో టిడిపి గెలుపు సంభరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో టిడిపి నేతలు బాణసంచా కాల్చి సంభరాలు చేసుకోని, ఒకరికోకరు స్వీట్లు తినిపించుకోని నాయకులుకు, కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి ఉపాధ్యాక్షుడు డాక్టర్ గజరావేణుగోపాల్, మాజీ సర్పంచ్ పచ్చిగళ్ల రత్నం, పార్టీ నాయకులు అహ్మద్, సిహెచ్ మహేశ్, బాలయ్య, అల్లం రాఘవయ్య, నూరు, ప్రేమ్, చింతగుంట రాజా, సిరిపురం రాజా, రామయ్య, కూరాకు బాలకృష్ణ, బాలయ్య, ఎన్‌డి మా భాషా, ఎస్‌కె గౌస్ భాషా, రసూల్ అహామద్, ఆఫ్రోజ్, ఫైరోజ్, ఎస్‌కె లతీఫ్, పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లెట్రిన్ గుంటలో పడి వ్యక్తి మృతి



**బిట్రగుంట, మార్చి 17 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని ఇబ్రహీంపేట మసీదు వెనుక వీధిలో లెట్రిన్ గుంటలో పడి మన్నెపల్లి పోలయ్య(56) మృతి చెందినట్లు శుక్రవారం బిట్రగుంట పోలీసులు గుర్తించారు. మండలంలోని కోవూరుపల్లి గ్రామానికి చెందిన మన్నెపల్లి పోలయ్య గత వారం రోజుల నుండి ఇంటికి రాలేదని కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం. పోలయ్యకు మద్యం తాగే అలవాటు వుందని ఆ అలవాటు ప్రకారం మూత్రవిసర్జనకు పోయి ఆ గుంటలో పడి మృతి చెందివుండవచ్చునని భావిస్తున్నారు. మృతదేహం బాగా ఉబ్బిపోయి వుండటంతో స్థానికులు గుర్తించి బిట్రగుంట పోలీసులకు సమాచారం అందించారు. స్టేషన్ ఇన్చార్జ్ ఎస్ఐ ఆదిలక్ష్మి సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా కోవూరుపల్లి వాసి ఇబ్రహీంపేటలో లెట్రిన్ గుంటలో పడి మృతి చెందిన కారణాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి వుంది.

## జేశాఫ్ ఆధ్వర్యంలో 23నుండి జర్నలిస్టులకు క్రికెట్ టోర్నమెంట్




**నెల్లూరు,మార్చి17 ప్రభాతవార్త-విద్య** జర్నలిస్ట్స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్(జేశాఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 23నుండి మూడురోజులపాటూ క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించటం జరుగుతుందని నుడా చైర్మన్, ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ముక్కాల ద్వారకానాద్ తెలిపారు. శుక్రవారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. నిత్యం పని ఒత్తిడిలో అలసిపోయే జర్నలిస్టులకు ఇటువంటి పోటీలు ఆటవిడుపును అందిస్తాయన్నారు. జిల్లావ్యాప్తంగా 12 టీంలు ఈ పోటీల్లో పాల్గొనున్నాయని, గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించనున్నామన్నారు. మాజీ రంజీ క్రీడాకారుడు మలిరెడ్డి కోటారెడ్డి మాట్లాడుతు వార్తల సేకరణలో ఉంచే పోటీ తత్వం క్రీడల్లో ఉండకూడదని, క్రీడస్ఫూర్తిని అందరూ కలిగి ఉండాలన్నారు. అలసిన దేహాలకు క్రీడలు ఔషదంలా పనిచేస్తాయని అందరూ ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేశాఫ్ జిలాల అధ్యక్ష్య , ప్రధాన కార్యదర్శులు కిషోర్, సునీల్, కార్యదర్శి నరేష్, మౌంట్ బాటన్ తదితరులు పాల్గొన్నారు.

## 2024లో టిడిపి అధికారం రావడం తథ్యం



**ముత్తుకూరు,మార్చి17,ప్రభాతవార్త** ఆంధ్రరాష్ట్రంలో 2024లో జరిగే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం తథ్యమని మండల తెలుగుదేశం పార్టీ యూత్ ఉపాధ్యక్షులు రాగాల శివకృష్ణ అన్నారు.శుక్రవారం ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం పంచాయతీలోపట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కంచర్ల శ్రీకాంత్ విజయ కేతనం ఎగరవేయడంతో స్థానిక ఆంజనేయస్వామివిగ్రహం వద్ద టిడిపి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించి కేక్ కట్చేసి బాణాసంచా కాల్చారు.ఈ సంబరాలకి నాయకులు,కార్య కర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు.ఈ సందర్భంగా రాగాల శివకృష్ణ మాట్లాడుతూ మా మీద ఉన్న అభిమానంతో కృష్ణపట్నంలో 90మంది పట్టభద్రులు తమకే ఓటు వేయడం జరిగిందని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి ప్రతి పట్టభద్రుల ఇంటికి వెళ్లి తమ అభ్యర్థిని గెలిపించాలని తమకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారన్నారు.మండల టిడిపి అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్రెడ్డి ఆధ్వర్యంలో మడల నాయకులు,కార్యకర్తలు,అంతా సమిష్టిగా కృషి చేశామన్నారు.రాష్ట్రంలో వైసిపి పాలన వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని,ఈ గెలుపు వైసిపి చెంపబట్టి లాంటిదని ఆయన అన్నారు.అందరూ చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయాలని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారని ఆయన తెలిపారు.నాలుగు సంవత్సరాల కాలంలో టిడిపి నాయకులుపైన కార్యకర్తల పైన వైసిపి కక్షకట్టి ఎన్నోకేసులు బనాయించి చాలా ఇబ్బందికి గురి చేసిందని ఆయన తెలిపారు.ఏడాదిలో ఎన్నికలు రావడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కసితో టిడిపికే మద్దతు తెలిపి 2024లో చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిగానిలబెట్టడం జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వావిల వెంకటరమణయ్య,ఇంజేపల్లి ఆదిశేషయ్య,కర్ణం నాగరాజు,అక్కయ్యగారి మొలకయ్య,చెంచుబాబు,కర్ణం రాజేష్, పురిని కార్తీక్,తొండంనాటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష కార్యక్రమాన్ని పరిశీలించిన డీఎల్పిఓ

**ఉలవపాడు,మార్చి17,ప్రభాతవార్త** వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నాడు మండలంలోని మన్నేటికోట గ్రామంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమం అమలవుతున్న తీరును కందుకూరు డిఎల్పిఓ కృష్ణమోహన్,ఉలపాడుఎంపీడీవో ఎల్.చెంచమ్మ పరిశీలించారు.ఈ సందర్భంగా జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశాలుఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముసునూరు మహలక్ష్మి తల్లి ఉత్సవాలకు భక్తులు తరలిరావాలి

**కావలి, మార్చి 17 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలో ముసునూరులో వేంచేసి వున్న మహలక్షమ్మ తల్లి ఉత్సవాలు ఈ నెల 22,23 తేదిలలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు, వైసిపి నేత, శ్రీశైలం దేవస్థానం పాలకమండలి సభ్యులు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి తెలిపారు. ముసునూరు మహలక్షమ్మ ఆలయం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మహలక్షమ్మ తల్లి మహోత్సవాలను అందరి సహకారంతో అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు వేలాదిగా తరలివచ్చి మహలక్షమ్మ తల్లి కృపకు పాత్రులు కాగలరని ఆయన తెలిపారు. ఈ ఆలయ ఉత్సవాలు గురించి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అందరి అధికారులను సమన్వయపర్చి ఉత్సవాలను నిర్వహించు కోవాలని ఎమ్మెల్యే ప్రతాప్కుమార్రెడ్డి చెప్పారన్నారు. ఎమ్మెల్యే సూచనలతో ముసునూరు గ్రామస్తుల సహకారంతో ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ప్రతి ఏట అమ్మవారి గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరపడం ఆనవాయితీగా మారిందన్నారు. ఈ ఏదాది కూడా ఉగాది నాడు ఉదయం నుంచి 23వ తేది సాయంత్రం వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు. అమ్మవారికి కుంకుమపూజ, పూలంగి సేవ విశేషంగా జరుగుతాయన్నారు. ఈ గ్రామోత్సవాలలో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భారీ విద్యుత్ దీప కాంతుల మధ్య అమ్మవారి ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అమ్మవారి ఉత్సవాలకు సహాయ సహకారాలు అందిస్తున్న కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ట్రాన్స్కో ఎఇ శ్రీనివాసులురెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, ముసునూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రొక్లేన్ అడ్డుకున్న స్దానికులు



**బుచ్చి మార్చి 17 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో డ్రైనేజి పనుల కోసం ప్రొక్లేన్ కాలువ తవ్వేం దుకు రాగాస్దానికులు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి నాయకు డు కళ్యాణ ఇంటి వద్ద వివాదం నెలకొంది.తమ కు పట్టా వున్న వరకు స్దలం వుంచి మిగిలినదానిలో కాలువ తొవ్వుకోవాలని ఆయన కోరారు.అందుకుపొక్లేన్ వారు అంగికరించక పోవడంతో ఆయన పొక్లేన్ అడ్డుకున్నారు.కాలువ నిర్మాణాంలో సంబందిత అధికారులు మున్సిపల్ అధికారులు ఎవ్వరు రాకుండా పొక్లేన్ యజమా ని వచ్చి ఇంటి నిర్మాణం పగలగొడతామనడం ఏమిటని వారు ఆందోళన వ్యక్తం చేశారు.కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణ

## మాలకొండ తలనీలాల పాట 2కోట్లా16,99వేలు



**వలేటివారిపాలెం,మార్చి17,ప్రభాతవార్త** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం తలనీలాలపై వేలంపాట నిర్వహించారు.2023-2024ఏడాదికి భక్తులు సమర్పించు తలనీలాల వసూలు చేసుకునేహక్కును శుక్రవారం దేవస్థాన ఆవరణలో ఆలయ కమీషనర్ కెబి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు పాటదారులు పాల్గొన్నారు.ఇందులో తిరుపతికి చెందిన గరుడ ఎంటప్రైజెస్సంస్థ 2కోట్లా16లక్షలా 99వేలా999 రూపాయలకు అధిక టెండర్ వేసి పాటను చేజిక్కించుకున్నారు.ఈ వేలంపాటలో దేవాలయ అధికారులు వైవిచౌదరి,స్థానిక సూపర్నెంట్ యు.శ్రీనివాసరావు,సహాయకులు వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## పొగాకు వాడకంతో క్యాన్సర్




**చేజర్ల, మార్చి17ప్రభాతవార్త:** పొగాకును వినియోగించడం వలన క్యాన్సర్ సోకే ప్రమాదం ఉందని డెంటల్ డాక్టర్ కె.రాధ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఆదూరుపల్లి సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పొగాకును వినియోగించడం , పొగత్రాగడం వలన క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థి దశనుంచే పిల్లలను పొగాకు ఉత్పత్తుల నుంచి దూరం చేయాలని, పాఠశాల ప్రాంగణంలో టొబాకో ఫ్రీగా ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. పొగాకు వాడడం వలన వచ్చే వివిధరకాల క్యాన్సర్లు, తద్వారా కలిగే నష్టాల గురించి ఫ్లకార్డుల ప్రదర్శనద్వారా తెలిపారు. అనంతరం ఆదూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల , అంబేద్కర్ బాలయోగి గురుకులంలో విద్యార్థులకు దంత సమస్యలు , చర్మవ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ప్రనతి ఒక్కరూ రోజు రెండు పూటలా బ్రష్ చేయాలన్నారు. దంతాలకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే దంత వైద్యుని సంప్రదించాలన్నారు. గుట్కాలు, పాన్మసాలాలు , సిగరెట్ తాగడం లాంటివి చేయరాదని , కుటుంబంలో ఎవరైనా పొగాకు ఉత్పత్తులు వాడుతుంటే వాటి వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. దంతాలను ఆరోగ్యంగా చూసుకుంటే మనిషి ఆరోగ్యంగా ఉంటారన్నారు. వివిధరకాల చర్మవ్యాధులు, వాటి వలన కలిగే అనర్థాల గురించి ఆమె వివరించారు .అనంతరం చిత్తలూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు దంత సమస్యలపై అవగాహన కల్పించారు. ప్రతిశుక్రవారం చిత్తలూరు పిహెచ్సిలో దంత సమస్యలపై ఓపి నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు .మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆదూరుపల్లి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిగుంట శేషగిరిరావ్ , అంబేద్కర్ బాలయోగి గురుకులం ప్రిన్స్పాల్ భీమవరపు శైలజాకుమారి, హెచ్విలు సత్యకుమారి,సుప్రజ, ఆరోగ్యకార్యకర్తలు నీరజ, జి.అరుణ, ఎంఎల్హెచ్పిలు , ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## 2024 టిడిపి గెలుపుకు ఇది నాంది

**కలువాయి మార్చి 17 ప్రభాతవార్త** 2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలిచి ప్రభుత్వాన్ని చేపడుతుంది అనడంలో ఎంఎల్సి ఎన్నికలలో వచ్చిన ఫలితాలు నాంది అని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గోనుగుంట వెంకటేశ్వర్లునాయుడు పేర్కున్నారు.ఈనెల 13 జరిగిన ఎంఎల్సి ఎన్నికలకు సంబందించి జరిగిన కౌటింగ్లో వచ్చిన ఎన్నికల ఫలితాలలో పట్టభద్రులు అసలైన తీర్పు నిచ్చారని అన్నారు.ఈ సందర్బంగా స్దానిక బస్టాండ్ సెంటర్ నందు తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.భారీగా బాణాసంచానికాల్చి సంబరాలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో వెంకటగిరి నియోజకర్గనాయకులు గడ్డం కిషోర్రెడ్డి, పార్టీ టౌన్ అద్యక్షులు చిల్లకూరి ప్రసాద్,క్లషర్ ఇన్చార్జి చల్లా విజయభాస్కర్రెడ్డి, ఎస్సిసెల్నాయకులు, సూరి పోగు నరసింహాలు,నాయ కులు,చంద్రమౌ లి,హరిబా బు,నిరంజన్,గిరిబాబు, తేజారెడ్డి,నారాయణరెడ్డి, కార్యకర్తలు పాల్గోన్నారు.

## ప్రజలు తిరగబడితే ఫలితాల ప్రభావం ఇదే



**పొదలకూరు మార్చి 17 ప్రభాతవార్త** ఎంఎల్సి ఎన్నికలలో టిడిపి అభ్యర్ది కంచర్ల శ్రీకాంత్ విజయం దాదాపు ఖరారు కావడంతో పొదలకూరు మండల తెలుగుదేశం పార్టీ అద్యక్షులు తలచిరు మస్తాన్బాబు ఆద్వర్యంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు శుక్రవారం సంబరాలు చేసుకున్నారు.సంగం రోడ్డు కూడలి వద్ద బాణాసంచిని కాల్చి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీగా బయలుదేరారు.ఈ సందర్బంగా తలచిరు మస్తాన్బాబు మాట్లాడుతు వైసిపి పాలనపై విసిగెత్తిన ప్రజలు తిరుగుబాటు ప్రకటించారని పట్టభద్రులు తమ విలువైన,తెలివైన ఓటు ను విజ్ఞతతో వేసి కంచెర్ల శ్రీకాంత్ను గెలిపించారని ప్రజలలో తిరుగుబాటు వస్తే ఫలితాల ప్రభంజనం ఇలాగా ఉంటుందంటు ఆయన గళమెత్తి మాట్లాడారు.వైసిపి పాలనపై విసిగెత్తిన ప్రజలు అవకాశం కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు.నేటి ఎన్నికల ఫలితాలే రేపు జరగబోయే సాధారణ ఎన్నికలకు సెమిపైనల్స్గా తమ పార్టీ భావిస్తుందని ఈ మేరకు పార్టీ క్యాడర్లో నూతన ఉత్సాహం చోటు చేసుకుందని సాదరణ ఎన్నికలు జరిగేంత వరకు అలుపెరగని శ్రమించి తెలుగుదేశం పార్టీని,చంద్రబాబు నాయకత్వాన్ని అధికారంలోకి తెస్తామని తెలుగుదేశం పోలిట్బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి ఆద్వర్యంలో అలుపెరగని పోరాటం చేస్తామని ఆయన పేర్కున్నారు.ఈఎన్నికలకు సహకరించిన పట్టభద్రులకు తమ ఓటును టిడిపి పార్టీ బలపరిచిన అభ్యర్దికి త్యాగం చేసినందుకు పాదాభివందనాలు అంటు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే పోరాట పఠిమతో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లిలని తెలుగుదేశం పార్టీ అదికారిన్ని స్దాపనకోసం శ్రమించాలని ఇందుకోసం నిరంతరం ప్రతి కార్యకర్త కార్మికుడులాగా ప్రతి నాయకుడు బాధ్యతాయుతంగా వ్యహరించి జరగనున్న ఎన్నికలలో విజయం సాధనకోసం కృషి చేయాలని పిలుపునిచ్చా రు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బక్కయ్యనాయుడు,రామజోగి నాయుడు,బాస్కర్రెడ్డి,దీపు,కొంగి మస్తానమ్మ,కొంగి రమణయ్య,అరుణమ్మ,సుగుణమ్మ, వెంకటరత్నం, ఆదాల మురళీ, పిన్నెల ప్రభాకర్,ఆకులూరు విజయ్, తదితరులు పాల్గోన్నారు.

## కలిగిరిలో టిడిపి సంబరాలు



**కలిగిరి, మార్చి17, ప్రభాతవార్త;** తూర్పు రాయల సీమ పట్టబద్రుల యంయల్సి అబ్యర్దిగా తెలుగుదేశం బలపచిన కంచర్ల శ్రీకాంత్ గెలుపొందడంతో కలిగిరిలోటిడిపి సంబరాలు జరుపుకున్నారు.శ్రీకాంత్ గెలుపొందినట్లు ప్రచార మాద్యమాల ద్వారా తెలుసుకున్న మండల తెలుగుదేశంపార్టీనాయకులు శుక్రవారం కలిగిరిలోసంబరాలు జరుపుకున్నారు.మొదట టిడిపి కార్యాలయంనుండి బాణాసంచాతో కలిగిరి బస్టాండుకు చేరిన నాయకులు యంఎల్సిగా గెలుపొందిన శ్రీకాంత్కు శుబాకాంక్షలు తెలిపారు.అనంతరం బాణాసంచా పెద్దఎత్తున కాల్సి తెలుగుదేశం జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అనంతరంతీపిమిటియిలు పంచుకొని కేక్ .కట్చేసి ప్రజలు పంచుకున్నారు. పార్టీ మండల అధ్యక్షులు బిజ్జం క్రిష్ణారెడిడ తదితరులు పాల్గొన్నారు

## సార్వత్రిక ఎన్నికల్లో విజయం మాదే



**నెల్లూరు మార్చి 17, ప్రభాతవార్త-వైద్యం** నేడు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు నాంది అని, రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం తథ్యమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జ్ అబ్దుల్అజీజ్, నగర నియోజకవర్గ ఇన్చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డిలు జోస్యం చెప్పారు. శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల విడుదలైన తరుణంలో టీడీపీ బలపరచిన అభ్యర్థి కంచర్ల.శ్రీకాంత్ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్చార్జ్ అబ్దుల్అజీజ్, నగర నియోజకవర్గ ఇన్చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డిల ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకుని, నాయకులు, కార్యకర్తలు ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకున్నారు. రాష్ట్రంలోని 9 జిల్లా పరిధిలోని 108 అసెంబ్లీ స్థానాలకు సంబంధించి ఈ నెల 13న జరిగిన తూర్పు రాయలసీమ, పశ్చిమ రాయలసీమ, ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ పూర్తిస్థాయిలో విజయం సాధించిందన్నారు. వైకాపా ప్రభుత్వంలో ఎన్నో కష్టనష్టాలకోర్చి ఈ రోజు తమ పార్టీ అభ్యర్థులు విజయ కేతనాన్ని ఎగురవేయడం మానసికంగా తమ పార్టీకి, నాయకులు, కార్యకర్తలకు ఎంతో మనో ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. జగన్ సైకో పాలన పోయి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ పాలన రానుందని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తెలుగుమహిళా అధ్యక్షురాలు పనబాక.భూలక్ష్మి, తాళ్ళపాక.అనూరాధలు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయం వైపు దూసుకుపోవడం తమకెంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు ఈ రోజు నుంచి నారా.లోకేష్ను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల్లోకి వెళ్ళి పూర్తిస్థాయిలో వైసీపీ వైఫల్యాలను ఎండగట్టాలని రానున్న ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు కుల మతాలకు అతీతంగా టీడీపీకి ఓటు వేసి తిరుగులేని మెజార్టీతో గెలిపించి చంద్రబాబునాయుడుని ముఖ్య మంత్రిని చేయాలని కోరారు. ఈ సంబరాల్లో నాయకులు రాష్ట్ర కార్యదర్శి జన్ని.రమణయ్య, మాతంగి.కృష్ణ, పిట్టి.నాగేశ్వరరావు, కాకర్ల.తిరుమలనాయుడు, పనబాక.భూలక్ష్మి, కువ్వారపు.బాలాజీ, కనపర్తి.గంగాధర్, మొయినుద్దీన్, మామిడాల.మధు, రాధాకృష్ణమనాయుడు, నెల్లూరు.మురళీనాయుడు, పూడి.ఆనంద్బాబు, మనోహర్నాయుడు, హరికృష్ణ, అల్లాబక్షు, నారా.శ్రీనివాసులునాయుడు, ఆకుల.హనుమంతు, ఉచ్చి.భువనేశ్వరీప్రసాద్, జలదంకి.సుధాకర్, తాళ్ళపాక.అనూరాధ, గోడ.పద్మ, అబీదాసుల్తానా, వనజారెడ్డి, జహీర్, కొమారి.విజయ, శ్రీదేవి, సుశీలమ్మ, కమ్మ.కళ్యాణి, దాక్షాయణి, బీవి.లక్ష్మి, బ్రహ్మయ్య, శ్రీను, గంగాధర్, గుత్తా.అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామపురం టిడిపి సంబరాలు



**సీతారామపురం మార్చి 17 ప్రభాతవార్త** తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్సి ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ అభ్యర్ధి కంచెర్ల శ్రీకాంత్ ఘన విజయం సాధించడపట్ల మండలకేంద్రమైన సీతారామపురంలో టిడిపి నాయకులు పెద్దఎత్తున బాణా సంచా పేల్ని కేకు కట్ చేసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. అనంతరం మాజీ జడ్పిటిసి కలెవెల జ్యోతి మాట్లాడుతు రాబోయే ఎన్నికలకు ఇది శుభపరిణామమని వారు పేర్కున్నారు.ఇది జగన్ప్రభుత్వాన్ని వ్యతిరేఖిస్తు పట్టభద్రులు ఇచ్చిన తీర్పు అని రాబోయే 2024 ఎన్నికలలో ప్రజలు ఇదే తీర్పు ఇస్తారని,చంద్రబాబునాయుడుకి పట్టకడతారని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా పట్టభద్రులకు ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు సర్పంచ్ బాగ్యమ్మ,నాయకులు చంద్రారెడ్డి,ఎస్సిసెల్నాయకులు నేలటూరు జాషూవా,వెంగళశెట్టి వెంకటేశ్వర్లు,రఘు, దేవర వెంకటేశ్వర్లు, పిడుగు రమేష్,జయరాములు, పెద్దగౌస్, తదితరులు పాల్గోన్నారు.

## పేద విద్యార్థులకు ప్రోత్సాహక ఉపకరణాలు అందజేయడం అభినందనీయం




**కావలి, మార్చి 17 ప్రభాతవార్త** మున్సిపల్ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల్ని ప్రోత్సహిస్తూ వారికి పరిరక్షణా ఉపకరణాలు అందజేయడం ఎంతైనా అభినందనీయమని విశ్వంబర ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత తాళ్ళూరి సువర్ణకుమారి తెలిపారు. కావలి పట్టణ పాతవూరు మున్సిపల్ హైస్కూలులో 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు శుక్రవారం శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నగంటి మాధవి ఆధ్వర్యంలో విద్యాసామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సువర్ణకుమారి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఇష్టపడి చదవాలన్నారు. అనుకున్న లక్ష్యాలను అధిగమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నగంటి మాధవి మాట్లాడుతూ అమెరికాకు చెందిన ఉప్పలపాటి మహేష్బాబు సహకారంతో పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నామన్నారు. పలువురి సంస్థల సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్, షార్ప్నర్స్, ఎరైజర్స్, స్కేల్స్, హాల్టికెట్ పౌంచ్లు అందజేయడం జరిగిందన్నారు. 10వ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ మధుసూదన్, దయాలక్ష్మి, మస్తాన్వలి, రోశయ్య, సరళకుమారి, ప్రసూన, పొన్నగంటి లక్ష్మీనిత్య తదితరులు పాల్గొన్నారు.

## చేజర్ల లో టిడిపి విజయోత్సవ సంబరాలు



చేజర్ల,మార్చి17ప్రభాతవార్త: శాసనమండలి ఎన్నికల్లో తూర్పురాయలసీమ గ్రాడ్యుయేట్ల ఎమ్మెల్సీగా టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ విజయం సాధించడంతో మండలంలో తెలుగుదేశంపార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. శుక్రవారం సాయంత్రం చేజర్ల బస్టాండు సెంటర్లోని ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. నాగులవెలటూరుకు చెందిన దాత, తెలుగుదేశంపార్టీ నాయకులు వేలూరు కేశవచౌదరి ఆధ్వర్యంలో ఈ సంబరాలు జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాల నుంచి తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై సంబరాల్లో పాలుపంచుకున్నారు. కేక్ను కట్చేసి అందరికి పంచిపెట్టారు. మండలంలోని అన్ని గ్రామాల్లోను బాణాసంచా మోతలతో దద్దరిల్లాయి. ఈసందర్భంగా వేలూరు కేశవచౌదరి మాట్లాడుతూ పాలకపక్షంపై ఉన్న వ్యతిరేకత ఏపాటిదో తెలుసుకోవడానికి ఎమ్మెల్సీ ఎన్నికలు నిదర్శనమన్నారు. యువత చదువుకున్న వారంతా ఆలోచించి ఓటు వేశారని , సరైన అభ్యర్థికి పట్టం కట్టారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏగ్రామంలోకి వెళ్ళినా తెలుగుదేశంపార్టీ పట్ల వారికున్న అభిమానం పాలకమండలి పట్ల ఉన్న అసంతృప్తి అవగతమయ్యాయన్నారు .రానున్న శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ విజయం తథ్యమన్నారు . గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల్లో తెలుగుదేశంపార్టీ విజయం సాధించడం హర్షణీయమన్నారు .ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి ఓటు వేయించుకోవాలని చూశారని ఎన్నికల్లో అది సాధ్యం కాలేదన్నారు. తనను ఇబ్బందిపెడితే ఎన్నికలకు దూరమవుతానని పోలీస్స్టేషన్కు పిలిపించారని ఇదంతా గమనించిన ప్రజలు తెలుగుదేశంపార్టీకి పట్టం కట్టారన్నారు. అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా సాధించిన విజయమన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రావి లక్ష్మీనరసారెడ్డి, నాయకులు అచ్చాల చెంచునారాయణరెడ్డి, చీర్ల వెంకటేశ్వర్లు, దొపాటి సుందరయ్య నాయుడు, సుధీర్, తెల్లపాటి వెంకటకృష్ణ , చావా ఇందుశేఖర్నాయుడు , పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.